# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 22 | గురువారం 23-01-2025 | పేజీలు : 12 | వెల-6




## దావోస్‌లో ఒకే వేదికపై ముగ్గురు సీఎంలు

'కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్' సమావేశంలో ముగ్గురు ముఖ్యమంత్రులు

దేశం ఒక యూనిట్‌గా పెట్టుబడులు

రాబట్టేలా కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ

కార్యక్రమం చర్చకు వచ్చిన వివిధ అంశాలు

దావోస్ ఛీఫ్ బ్యూరో పల్లె వెలుగు

దావోస్‌లో ఒకే వేదికపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కనిపించారు. ఇక్కడ జరిగిన 'కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్' సమావేశంలో ఈ ముగ్గురు ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. దేశం ఒక యూనిట్‌గా పెట్టుబడులు రాబట్టేలా కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. రాష్ట్రాల అభివృద్ధి-సంక్షేమం, ఆర్థిక వ్యవస్థ, గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), రక్షణ రంగంలో పెట్టుబడులకు సంబంధించిన అంశాలు సమావేశంలో చర్చకు వచ్చాయి.

## గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జాబితాలో జనసేన



జనసేనకు గాజు గ్లాస్ గుర్తును

శాశ్వత చిహ్నంగా గుర్తిస్తూ కేంద్ర

ఎన్నికల సంఘం ఉత్తర్వులు

పవన్ కల్యాణ్ కు లేఖ పంపిన

కేంద్ర ఎన్నికల సంఘం

ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేసిన

జనసేన పార్టీ

2లో



అమరావతి ఛీఫ్ బ్యూరో పల్లె వెలుగు

## దావోస్ కాంగ్రెస్ సెంటర్ లో సమావేశానికి కాలినడకన నారా లోకేశ్




దావోస్ లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు

ఏపీ ప్రభుత్వం పెట్టుబడుల వేట

కీలక సమావేశాలతో

చంద్రబాబు, నారా లోకేశ్ బిజీ

## కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ




కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ

జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్

101వ సాక్షిగా ప్రకాశ్ స్టేట్‌మెంట్

రికార్డ్ చేసిన కమిషన్

తుమ్మిడిహట్టి నుంచి కాళేశ్వరంకు సైట్

మార్పుపై కమిషన్ ప్రశ్నించిందన్న ప్రకాశ్

2లో

## దావోస్ లో బిల్‌గేట్స్ తో చంద్రబాబు భేటీ

దావోస్ లో చంద్రబాబు టీమ్ పర్యటనకు

నేడు మూడో రోజు

నేడు కూడా పలు కీలక సమావేశాలు

ఎన్నో ఏళ్ల తర్వాత బిల్ గేట్స్ ను మళ్లీ

కలిశానంటూ చంద్రబాబు ట్వీట్

2లో



దావోస్ ఛీఫ్ బ్యూరో పల్లె వెలుగు

## అమరావతి నిర్మాణానికి రూ.11 వేల కోట్లు



అమరావతి బ్యూరో పల్లె వెలుగు

ఊపందుకోనున్న ఏపీ

రాజధాని అమరావతి

నిర్మాణం

రూ.11 వేల కోట్ల

రుణానికి హడ్కో ఆమోదం

హర్షం వ్యక్తం చేసిన

మంత్రి నారాయణ

ఏపీ రాజధాని అమరావతికి హడ్కో శుభవార్త చెప్పింది. అమరావతి నిర్మాణానికి రూ.11 వేల కోట్ల నిధుల విడుదలకు హడ్కో అంగీకారం తెలిపింది. దీనిపై ఏపీ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ స్పందించారు. అమరావతి నిర్మాణానికి రూ.11 వేల కోట్ల నిధుల కోసం హడ్కోతో సంప్రదింపులు జరిపామని వెల్లడించారు. హడ్కో నిర?యంతో రాజధాని పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం హడ్కో గతంలోనే రూ.11 వేల కోట్లు కేటాయించింది. దీనిపై గతేడాది అక్టోబరులోనే మంత్రి నారాయణ హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్టతో సమావేశమై నిధుల విడుదలపై చర్చించారు. హడ్కో నుంచి రుణం విడుదలకు ఏపీ ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు, నిధుల వినియోగం తీరుతెన్నులను మంత్రి నారాయణ అప్పట్లోనే హడ్కో సీఎండీకి వివరించారు. ఈ నేపథ్యంలో, తాజాగా ముంబయిలో జరిగిన హడ్కో బోర్డు సమావేశంలో నిధుల విడుదలకు ఆమోదం లభించింది.

## ఇవి గ్రామసభలా... ఖాకీల క్యాంప్ లా?



కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు

మొదలయిందన్న కేటీఆర్

కాంగ్రెస్ నేతల బెదిరింపులతో గ్రామసభలు

నిర్వహించారన్న కేటీఆర్

పోలీసుల పహారాలో గ్రామాలను

నింపేశారని మండిపాటు

-మిగతా2లో

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టారు. మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజాతిరుగుబాటు మొదలయిందని ఆయన అన్నారు. గ్యారెంటీల గారడీపైజనగర్జన షురూ అయిందని...అసమర్థ ముఖ్యమంత్రి అస లు స్వరూపం బట్టబయలైందని చెప్పారు. ఇక కాలయాపనతో కాలం సాగదనిఅటెన్షన్ డైవర్షన్ ఏమాత్రం చెల్లదని అన్నారు రేషన్ కా ర్డు ల కు సంబంధించి ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పం దిం చా రు.

## తెలంగాణలో మేఘా భారీ పెట్టుబడులు




మేఘా ఇంజనీరింగ్ కంపెనీతో

తెలంగాణ సర్కార్ మూడు

కీలక ఒప్పందాలు

రూ.15వేల కోట్ల పెట్టుబడులు

పెట్టేందుకు ముందుకు

వచ్చిన మేఘా

మేఘా ప్రాజెక్టుల ద్వారా దాదాపు

7వేల మందికి ఉద్యోగ,

ఉపాధి అవకాశాలు

2లో

# కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ

కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట తెలంగాణ రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి.ప్రకాశ్ హాజరయ్యారు. కాళేశ్వరం ఆనకట్టలకు సంబంధించిన అంశాలపై కమిషన్ ఆయనను ప్రశ్నించింది. విచారణ అనంతరం వి.ప్రకాశ్ మీడియాతో మాట్లాడారు. ఈ కేసులో 101వ సాక్షిగా తన స్టేట్‌మెంట్‌ను కమిషన్ రికార్డ్ చేసుకుందన్నారు. తన వద్ద సమాచారం ఉందని గతంలో తానూ కమిషన్‌కు ఓ స్టేట్‌మెంట్, ఓ నోట్ సమర్పించానన్నారు. వాటి ఆధారంగా కమిషన్ తనను క్రాస్ ఎగ్జామిన్ చేసిందన్నారు. వీటిలో కొన్ని అంశాలపై తన వివరణ తీసుకున్నారని తెలిపారు. తుమ్మిడిహట్టి నుంచి కాళేశ్వరంకు సైట్‌ను ఎందుకు మార్చవలసి వచ్చింది? దానిని సమర్థిస్తున్నారా? అంటూ పలు ప్రశ్నలు వేసినట్లు చెప్పారు. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదని, బ్యారేజీ ఎత్తును తగ్గించాలని మహారాష్ట్ర అభ్యంతరం తెలిపిందని వెల్లడించారు. అందుకే మార్చినట్లు చెప్పారు. మేడిగడ్డ వద్ద ఆనకట్ట వద్దని ఇంజినీర్ల కమిటీ చెప్పింది కదా? అని కమిషన్ ప్రశ్నించిందని, కానీ రిటైర్డ్ ఇంజినీర్ల కమిటీ అలా చెప్పలేదని ఆయన తెలిపారు. బొగ్గు గనుల వద్ద సొరంగాలు వద్దన్న సిఫార్సులను నాటి ప్రభుత్వం గౌరవించినట్లు చెప్పారు. నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకొని కాళేశ్వరంను నిర్మించినట్లు చెప్పారు. తాము రికార్డులు, డాక్యుమెంట్ల ఆధారంగా పనిచేస్తామన్నారు.




## ఘోర రైలు ప్రమాదం.. 20 మంది సజీవ దహనం

మహారాష్ట్రలో జల్‌గావ్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది.

పరండా రైల్వేస్టేషన్ సమీపంలో పుష్పక్ ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగాయి.

ఈ విషాద ఘటనలో 20 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు.



## తెలంగాణలో మేఘా భారీ పెట్టుబడులు

ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు సందర్భంగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పలు కంపెనీలు ఆసక్తి కనబరుస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందంతో ప్రముఖ సంస్థలు చర్చలు జరిపి ఒప్పందాలు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో మేఘా ఇంజనీరింగ్ (ఎంఇఐఎల్) కంపెనీతో తెలంగాణ సర్కార్ మూడు కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది. మొత్తం రూ.15 వేల కోట్లతో 2160 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఉత్పత్తి ప్రాజెక్టు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ప్రాజెక్టు, అనంతగిరి కొండల్లో ప్రపంచ స్థాయి వెల్‌నెస్ రిసార్ట్ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వంతో మేఘా ఇంజనీరింగ్ సంస్థ అవగాహన ఒప్పందాలు చేసుకుంది. మేఘా పెట్టుబడి నిర?యాలను పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్వాగతించారు. ఈ మూడు ప్రాజెక్టుల ద్వారా దాదాపు ఏడు వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్టుకు రూ.11వేల కోట్లు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ప్రాజెక్టుకు రూ.3వేల కోట్లు, వరల్డ్ క్లాస్ లగ్జరీ వెల్‌నెస్ రిసార్ట్‌కు రూ. వెయ్యి కోట్లు పెట్టుబడులు పెట్టాలని సంస్థ నిర?యించింది.

## తుర్కియే హెూటల్‌లో ఘోర అగ్నిప్రమాదం..

**తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో ఘటన**
**ప్రమాదం నుంచి తప్పించుకునే ప్రయత్నంలో భవనంపై నుంచి దూకి కొందరి మృతి**
**స్కూళ్లకు శీతాకాల సెలవులు కావడంతో కిక్కిరిసిన హెూటల్ ప్రమాద సమయంలో**
**హెూటల్‌లో 238 మంది**
**ఘటనకు కారణమైన వారు తప్పించుకోలేరన్న మంత్రి**

తుర్కియే (టర్కీ) లోని ఓ 12 అంతస్తుల హెూటల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 76 మంది మృతి చెందారు. ప్రమాదం నుంచి తప్పించుకునే ప్రయత్నంలో భవనంపై నుంచి దూకి కొందరు ప్రాణాలు కోల్పోయారు. వాయవ్య తుర్కియేలోని పాపులర్ స్కీ రిసార్ట్‌లోని హెూటల్‌లో జరిగిందీ ఘటన. బోలు ప్రావిన్స్ కొరొగ్లు పర్వత ప్రాంతాల్లోని కర్తల్‌కయ వద్దనున్న రిసార్టులోని గ్రాండ్ కర్తాల్ హెూటల్‌లో నిన్న తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో ఈ దురెటన జరిగింది. స్కూళ్లకు శీతాకాల సెలవులు కావడంతో పర్యాటకులతో హెూటళ్లు కిక్కిరిసిపోయాయి. ఈ కారణంగానే మృతుల సంఖ్య భారీగా ఉందని తుర్కియే అంతర్గత వ్యవహారాలశాఖ మంత్రి అలీ యెర్లికయే తెలిపారు. ఈ ఘటనతో తమ హృదయాలు బద్దలయ్యాయని, ఘటనకు కారణమైన వారు తప్పించుకోలేరని హెచ్చరించారు. పై అంతస్తుల్లో ఒక్కసారిగా గందరగోళం ఏర్పడిందని, కొందరు దుప్పట్లు ఉపయోగించి కిందికి దిగేందుకు ప్రయత్నించారని హెూటల్ మూడో అంతస్తులో ఉన్న పర్యాటకుడు యెల్కోవన్ తెలిపారు. ఇప్పటి వరకు చనిపోయిన 76 మందిని గుర్తించామని, 45 మృతదేహాలను వారి బంధువులకు అప్పగించామని మంత్రి తెలిపారు. ప్రమాద సమయంలో హెూటల్‌లో 238 మంది ఉన్నారు. తెల్లవారుజామున 3.27 గంటలకు ప్రమాదం సంభవిస్తే 4.15 గంటలకు అగ్నిమాపక సిబ్బంది హెూటల్‌కు చేరుకున్నారు. ఈలోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

## మన జీవన విధానంలో అన్నిటికంటే ముఖ్యమైనది వైద్యం: కేంద్ర పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ




**తణుకు: చీఫ్ బ్యూరో జనవరి 22, పల్లె వెలుగు**

తణుకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ మరియు కమిటీ చైర్మన్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయం మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, తణుకు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు కమిటీ కో చైర్మన్ ఆరుమిల్లి రాధాకృష?, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయం మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ మన జీవన విధానంలో అన్నింటికంటే ముఖ్యమైనది వైద్యం అన్నారు. భారత ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పాయ్ విద్యా, వైద్యం ఉచితంగా ఇస్తే మిగతావి ఏమి ఉచితంగా ఇవ్వాల్సిన అవసరం లేదని అనేవారిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వైద్యానికి ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాలంటే కుటుంబాలు కుదేలైపోతున్నాయని, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తే అందరికీ వైద్యం అందుబాటులో ఉండి, ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ఉంటారని అన్నారు. తణుకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించి అన్ని విధాల సహాయ సహకారాలను అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యానికి తొలి ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. అన్ని నియోజకవర్గాల్లో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటుకు ఆలోచన చెసి ఆ దిశగా చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. అత్తిలిలో కూడా డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. తణుకు ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించిన పనుల అంచనాల నివేదికను అందజేస్తే అవసరం మేరకు నిధులను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు ఏ గ్రాంట్స్ వచ్చిన తొలి ప్రాధాన్యతను వైద్యానికి అందజేయాలని జిల్లా యంత్రాంగానికి సూచించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్వీర్యం అయిపోయాయని, మళ్లీ వాటికి పునర్జీవం కల్పించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా రూ.ఐదు లక్షలు పరిహారం అందుకోవచ్చని, 75 సంవత్సరాలు లోపు ఉన్నవారు దరఖాస్తు చేసుకునేలా పెంచడం జరిగిందన్నారు. దేశంలో 2014 నుండి 2024 వరకు 800 మెడికల్ కాలేజీలను, అంతకుముందు 50,000 ఉన్న మెడికల్ సీట్లను 1,10,000 కు పెంచడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా 22 ఎయిమ్స్ ఉండగా మన రాష్ట్రంలో ఒక ఎయిమ్స్ మంగళగిరిలో వెయ్యి పడకలతో రూ.170 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ మరియు ఆస్పత్రి అభివృద్ధి సంఘం చైర్ పర్సన్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై తరచూ సమీక్షలు చేయడంతో మంచి సర్వీసులను ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. కాయకల్ప ప్రోగ్రాం కింద రాష్ట్రవ్యాప్తంగా 10 అవార్డులు ఇవ్వగా మన జిల్లాలోని ఆరు ఆసుపత్రులకు అవార్డులు అందుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ఒక అవార్డు తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రికి, ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రావడం జరిగింది అన్నారు. తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య నిమిత్తం ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనను పంపడం జరిగిందని తెలిపారు. అలాగే ఐసీయూ, ఎమ్ ఆర్ ఐ, సిటీ స్కాన్ ఏర్పాటుకు 16వ ఫైనాన్స్ ఫండ్స్ నుండి మంజూరుకు ప్రతిపాదనను సమర్పించడం జరిగిందన్నారు. ఆసుపత్రి నూతన భవనాల ఏర్పాటుకు పాత బిల్డింగులను కూల్చేందుకు అవసరమైన అనుమతులు, బ్లడ్ బ్యాంకు, డిస్టిక్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారు. అవసరమైన అనుమతులు, నిధులు అందిన వెంటనే ఆస్పత్రి అభివృద్ధికి పనులను ప్రారంభించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. తణుకు శాసనసభ్యులు మరియు ఆస్పత్రి అభివృద్ధి సంఘం కో చైర్మన్ ఆరుమిల్లి రాధాకృష? మాట్లాడుతూ 2014- 2019 మధ్య టిడిపి ప్రభుత్వం జిల్లా ఆస్పత్రికి అప్డేట్ చేసే వంద పడకల ఆసుపత్రిలో అదనంగా 50 పడకలను మంజూరు చేయడం జరిగిందన్నారు. అప్పటి టిడిపి ప్రభుత్వం, నేటి కూటమి ప్రభుత్వంతోనే తణుకు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి బాటలు వేయడం జరిగిందన్నారు. ఆస్పత్రి అభివృద్ధికి సంబంధించిన పనులకు 16 వ ఫైనాన్స్ నిధులకు ప్రతిపాదనను పంపడం జరిగిందన్నారు. అత్యవసర మరమ్మత్తుల నిమిత్తం రూ.76 లక్షల ప్రతిపాదనను కూడా పంపడం జరిగింది అని తెలిపారు. తణుకు ఆసుపత్రి నందు ప్రధానంగా ఐసియు, సిటీ స్కాన్, ఎమ్ ఆర్ ఐ, ట్రామా కేర్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని గుర్తించి ప్రతిపాదనను నివేదించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. లైన్స్ క్లబ్ సహకారంతో ప్రస్తుతం 10 యూనిట్ల డయాలసిస్ కు అదనంగా మరో ఐదు యూనిట్లు ఏర్పాటు చేస్తే మొత్తం మొత్తం 15 యూనిట్లకు పెంచడం జరిగిందని తెలిపారు. బ్లడ్ బ్యాంకు కూడా నిధులను కేటాయించడం జరిగిందని త్వరలో అందుబాటులో తీసుకు రావడం జరుగుతుందని తెలిపారు. నెలల నిండకముందే పుట్టిన చిన్నారులకు వెంటిలేషన్ యూనిట్ అవసరం ఉందని దీనికి ఎస్ ఎం సి యు యూనిట్స్ ను అప్ గ్రేడ్ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేస్తామని, సిబ్బంది కొరతను తీర్చేందుకు కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తణుకు నియోజవర్గంలో వివిధ పనుల నిమిత్తం రూ.1.5 కోట్లు పార్లమెంటు సభ్యులు నిధులను అందజేసినందుకు కేంద్రం మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అత్తిలిలో రూ.75 లక్షలతో డయాలసిస్ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సింథటిక్ ఒక ట్రాక్ కు రూ.30 లక్షలు, ఇరగవరం గ్రామంలో స్మశాన వాటిక అభివృద్ధికి రూ.20 లక్షలు, వేల్పూరు వాకింగ్ ట్రాక్ కు రూ.25 లక్షలు ఖర్చు చేయునట్లు తెలిపారు. రానున్న ఆరు నెలల్లో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో డి సి హెచ్ ఎస్ డా.పి.సూర్యనారాయణ, మెంబర్ కన్వీనర్ డాక్టర్ వి.అరుణ, కమిటీ సభ్యులు వల్లూరి గంగరావు, సుంకర ప్రసాద్, వి. జాన్ లిల్లీ, టి.రామ్ కుమార్, యు ఎస్ వై రాజాబాబు, కె ధనలక్ష్మి కిరణ్మై, విజయవత్ కనరాజ్, డా.అయేషా ఖాన్ పతాన్, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జాబితాలో జనసేన..

గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జాబితాలో జనసేన చేరడం పట్ల ఆ పార్టీ స్పందించింది. 2024 ఎన్నికల్లో సాధించిన 100 శాతం స్ట్రైక్‌రేట్‌కు ఇది గుర్తింపు అని పేర్కొంది. గాజు గ్లాస్ గుర్తు పార్టీ శాశ్వత ఎన్నికల చిహ్నంగా మారిందని వెల్లడించింది. దశాబ్ద కాల జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ గారి పోరాటానికి, గడచిన ఎన్నికల్లో సాధించిన చారిత్రక విజయంతో చరిత్ర సృష్టించిన జనసేన పార్టీని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీగా గాజు గ్లాస్ గుర్తును శాశ్వత చిహ్నంగా గుర్తిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొంది. సమాజంలో మార్పు కోసం పవన్ కల్యాణ్ 2014లో పార్టీ స్థాపించారని పేర్కొంది. నేడు నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన సందర్భంగా ప్రతి జనసైనికుడికి, వీరమహిళకు, నాయకులకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా హృదయపూర్వక అభినందనలు తెలిపింది. ఇక గత సార్వత్రిక ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ తో జనసేన పార్టీ రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు ఎంపీ స్థానాల్లోనూ విజయఢంకా మోగించింది.

## దావోస్ కాంగ్రెస్ సెంటర్ లో సమావేశానికి కాలినడకన నారా లోకేశ్

స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సులో ఏపీ ప్రభుత్వ పెట్టుబడుల వేట కొనసాగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ అంతర్జాతీయ కంపెనీల సీఈవోలు, చైర్మన్లతో వరుస సమావేశాలు నిర్వహిస్తూ, పెట్టుబడుల సాధనకు శక్తిమేర కృషి చేస్తున్నారు. కాగా, దావోస్ లోని కాంగ్రెస్ సెంటర్ లో ఓ సమావేశానికి నారా లోకేశ్ కాలినడకన వెళ్లడం ఓ వీడియోలో కనిపించింది. తాము బస చేస్తున్న హెూటల్ నుంచి వాహనంలో బయల్దేరిన లోకేశ్... మార్గమధ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ట్రాఫిక్ జామ్ లో వాహనం నిలిచిపోవడంతో, తన బృందంతో కలిసి ఆయన రోడ్డు మార్గంలో కాలినడకన కాంగ్రెస్ సెంటర్ చేరుకున్నారు. కీలక సమావేశానికి సకాలంలో చేరుకోవాలన్న ఆయన తపన పట్ల నెటిజన్లు అభినందిస్తున్నారు.

## దావోస్ లో బిల్ గేట్స్ తో చంద్రబాబు భేటీ

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ లో నేడు మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ తో సమావేశమయ్యారు. దీనిపై చంద్రబాబు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. బిల్ గేట్స్ తో తొలిసారిగా 1995లో కలిశానని... అప్పుడు తమ మధ్య ఐటీ గురించి చర్చ జరిగిందని వెల్లడించారు. ఇప్పుడు 2025లో మరోసారి గేట్స్ తో సమావేశమయ్యానని, అయితే ఈసారి తమ మధ్య ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) అంశం చర్చకు వచ్చిందని చంద్రబాబు వివరించారు. ఎన్నో సంవత్సరాల తర్వాత బిల్ గేట్స్ ను మళ్లీ కలవడం సంతోషం కలిగించిందని తెలిపారు.

## ఇవి గ్రామసభలా... ఖాకీల క్యాంప్ లా?

“ఈ దరఖాస్తుల దందా నడవదు. ఈ ఆగ్రహ జ్వాల ఇక ఆగదు. నమ్మించి చేసిన నయవంచనకు నాలుగు కోట్ల సమాజం ఊరుకోదు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు గ్రామ సభలు అట్టుడికాయి. ఇవి గ్రామసభలా... ఖాకీల క్యాంప్ లా?” అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతల బెదిరింపులతో గ్రామసభలు నిర్వహించారని కేటీఆర్ మండిపడ్డారు. పోలీసు పహారాలో గ్రామాలను నింపేసి గ్రామసభలను నిర్వహించారని దుయ్యబట్టారు. ‘మీరు చెప్పిన ప్రజా పాలన ఇదా? మీరు చెప్పిన ఇందిరమ్మ పాలన ఇదా? అని ప్రశ్నించారు. పోలీసుల నడుమ.. ఆంక్షల నడుమ.. పథకాలకు అర్హుల గుర్తింపట’ అంటూ ఎద్దేవా చేశారు. నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అనే విధంగా కాంగ్రెస్ పాలన ఉందని విమర్శించారు.



# మహిమాన్వితం మంత్రాలయ చరితం.



**-చతుర్యుగ సమ్మేళన క్షేత్రం.**

**-సాక్షాత్తు వైకుంఠ ద్వారపాలకుడు శంకుకర్ణుడు**


**మంత్రాలయం జనవరి 22 పల్లె వెలుగు** జగత్తులో ధర్మమునకు హాని సంభవించి అధర్మం ప్రవర్ధమానమగు సమయంలో భగవానుడే తనకు తానే స ృజించుకొని ధర్మ రక్షణకు పూనుకొంటాడు. సాదు జనులను, భక్తులను కష్టములు నుంచి రక్షించుట కొరకు ధర్మ పరిరక్షణకు ప్రతి యుగంలోనూ భగవంతుడు ఏదో ఒక రూపంలో అవతరిస్తూ ఉంటాడు. ఈ విధంగా భగవదంశతో జన్మించిన కోవకు చెందినవారే జగద్గురువులు శ్రీరాఘవేంద్ర యతీంద్రులు. ఈమహనీయుడు కొలువుదీరిన మంచాలు(నేటి మంత్రాలయం) మహిమాన్వితమై భక్తులకు చిరస్మరణీయంగా మారింది. శ్రీరాఘవేంద్రుల దర్శనం సకలపాప హరణమని భక్తులు కీర్తించడం గమనార్హం. శ్రీరాఘవేంద్రుల చరిత్ర పుటలను పరిశీలిస్తే సాక్షాత్తు వైకుంఠ ద్వారపాలకుడు, విష?భక్తుడైన శంకుకరు?డు దేవలోకంలో బ్రహ్మదేవుని కోపానికి గురై రాక్షసుడై జన్మించమని శపించబడ్డాడు. అయితే శ్రీమహావిష?వు తన భక్తుడైన శంకుకరు?ని శాపాన్ని లోకకళ్యాణార్థం వినియోగించ నెంచి మొదటి జన్మలో హరి భక్తి పరాయణుడవై విశ్వ విఖ్యాతి పొందగలరని అదే విధంగా హరి భక్తి సమన్వితుడవై కలియుగంలో మరో రెండు జన్మలు ధరించి భక్తజన ధర్మ పరిరక్షణ గావింపుమని శంకుకరు?ని ఆశీర్వదించాడు. ఈజన్మలలో మొదటిది క ృతయుగంలో రాక్షస కులంలో హిరణ్య కశిపుడను రాక్షస రాజుకు ప్రహ్లాదుడిగా జన్మించి అణువణువునా హరి కలడంటూ తండ్రికి జ్ఞానోదయం కల్పించే ప్రయత్నం చేసి నరసింహ్మా అవతారానికి పరోక్ష కారకుడైనాడు. కలియుగంలో రెండవదిగా క్రీస్తుశకం 1447లో అబ్బూరు గ్రామంలో సీతమ్మ రామాచార్యుల దంపతులకు వ్యాసాలుగా జన్మించాడు. మధ్వపీఠాధిపతులైన బ్రహ్మణ్య తీర్థులకు ఇచ్చిన మాట ప్రకారం వ్యాసరాయలు మధ్వపీఠానికి సమర్పించబడి ఎనిమిదవ యేటనే సన్యాసాశ్రమం స్వీకరించి మహాపండితుడై భక్తి, జ్ఞాన వైరాగ్యము లను ప్రబోధిస్తూ ద్వైతమత విజయ పతాకం ఎగురవేశారు. వ్యాసం రాయలు భారతదేశ వ్యాప్తంగా పర్యటించి 732 హనుమద్విగ్రహాలను ప్రతిష్టించినట్లు తెలుస్తోంది. క్రీస్తుశకం 1539లో తొంబైమూడవ యేట వ్యాసం రాయలు హంపీ క్షేత్రంలో సమాధినొందటం జరిగింది. మూడవ జన్మలో పంచద్రావిడ బ్రాహ్మణశాఖలో గోపమ్మ తిమ్మనాభట్టు అను పుణ్య దంపతులకు కలియుగ దైవమైన శ్రీవేంకటేశ్వరుని వరప్రసాదంగా వెంకన్న జన్మించాడు. ఈ వెంకన్న శ్రీరాఘవేంద్రస్వామిగా జగద్విఖ్యాతినొంది కోరిన భక్తులకు కొంగుబంగారం అయ్యారు. క్రీ.శ.1601లో వెంకన్న జన్మించాడు. ఐదు సంవత్సరాల వయస్సులోనే తండ్రి తిమ్మనాభట్టు కన్ను మూశారు. అన్న గురురాజు పోషణలో వెంకన్న విద్యా భ్యాసం కొనసాగింది. ఉపనయనం కార్యక్రమం తర్వాత వెంకన్న అక్క వెంకమ్మ, ఆమె భర్త లక్ష్మీనరసింహ్మాచార్యులు వెంకన్న భాద్యతలను స్వీకరించారు. వెంకన్న బావ పెంపకంలో మహా పండితుడైనాడు. విద్యాభ్యాసం ముగించుకొని అన్నావు దినాలను చేరుకొన్న వెంకన్నకు సరస్వతి అను కన్యామణితో వివాహం జరిపించారు గురు రాజు. ఎళీలీణానుబంధ రూపేణా పశు, పతి, సుతాలయ అన్నట్లు వెంకన్నకు యోగ్యమైన కన్య భార్యగా లభించింది. సంసారం సుఖంగా సాగుతున్నా ఆర్థిక పరిస్థితులు సరిగా లేనందున అన్నా గురురాజకు పోషణ భారతంలో సహకరించాలని అనుకొన్నాడు వెంకన్న. అయితే ఆత్మగౌరవాన్ని చంపుకోలేక ఉత్తమ గ్రంథాలకు భాస్యం వ్రాయాలనుకున్నాడు. అన్నా వదినలు తోడ్పాటుతో, భార్యప్రోత్సాహంతో మధ్వపీఠాధిపతులైన శ్రీసుధీంద్రతీర్థుల దగ్గర సుధ విద్యను అభ్యసించేందుకు వెంకన్న కుంభకోణం చేరుకొన్నాడు. శ్రీసుధాధి షటాస్త్రాలు అన్నింటిని అభ్యసించ వచ్చిన వెంకన్నను



మధ్వపీఠాధిపతులు శ్రీసుధీంద్రతీర్థులు అనుగ్రహించారు. ప్రహ్లాద, వ్యాసం రాయలు అంశ అయిన వెంకన్నను ప్రేమగా చూసుకోసాగారు. పగలు గురువులు సన్నిధిలో నేర్చిన సుధపాఠానికి రాత్రివేళ పరిమళం అన్నా పేరున భాస్యం వ్రాసేవారు వెంకన్న. ఒకరోజు గురుదేవులు శిష్యులకు సుధ పాఠాన్ని బోధిస్తూ ఒక వాక్యంపై సందేహం కలిగి పాఠాన్ని మరుసటి రోజు చెబుతానని శిష్యులను పంపి వేశాడు. అయితే వెంకన్న మాత్రం జరిగిన పాఠాన్ని మననం చేసుకుంటూ అందలి అర్థాన్ని గ్రహించి హాస్యం వ్రాసి నిద్రించాడు. ఆరాత్రి సుధీంద్ర ఉలవచారు వెంకన్న నివసించే శిథిల మండపం వద్దకు చేరుకున్నాడు. వెంకన్న తొలి దగ్గర ఉన్న తాళపత్రాలు తీసి విషయాలను చదివాడు. తనకు కలిగిన సందేహానికి సైతం వెంకన్న హాస్యం వ్రాసి ఉండటం గమనించి సంతోషంతో తన శాలువాలు వెంకన్నపై కప్పి తాళపత్ర గ్రంథాన్ని తీసుకొని వెళ్ళాడు. ఉదయం వెంకన్న భయాన్ని పోగొట్టి అదుతే పాండిత్యాన్ని శిష్యులకు వివరించి వెంకన్నకు 'పరిమళాచార్య' అను బిరుదునిచ్చారు సుధీంద్రల వారు. శిష్యులతో కలిసి సంచారం బయలుదేరారు. మధురలో మహాభాస్యంపై సన్యాసిని ఓడించి వెంకన్న మహాభాషాచార్యుడైనాడు. తంజావూరులో వెంకన్న యజ్ఞనారాయణ దీక్షితులు తో ద్వైతం, అద్వైతం అను వాటిపై వాదన సాగించి విజయం పొందాడు. దీంతో వెంకన్న భట్టాచార్యులన్న బిరుదాంకితులైనారు. వెంకన్న గురువు శ్రీ సుధీంద్ర ఉంది ఆశీస్సులతో వెంకన్న ఇంటికి తిరిగి వెళ్ళాడు. వెంకన్న, సరస్వతి దంపతులకు లక్ష్మి నారాయణ అను పుత్రుడు జన్మించాడు. శిష్యులకు పాఠాలు చెబుతూ కాలం గడుపుతున్న సమయంలో గ్రామంలో సంపన్నుని ఇంట జరుగు వివాహవేడుకలకు వెళ్ళమన్న భార్య సరస్వతి కోరికపై ఆ గ్రామం చేరుకున్నాడు. ఆసంపన్నుని ఇంట పురోహితులు వెంకన్నను సాధారణ వ్యక్తిగా భావించి గంధం తీయు పనిని అప్పగించారు. వెంకన్న తెలియకుండా అగ్నిస్తోత్రం ఉచ్చరించ బడిందని వెంటనే వరుణస్తోత్రం వల్లించి అందరి మంటలను చల్లార్చారు. ఇంటి యజమాని వివాహానంతరం వెంకన్నను ఘనంగా సత్కరించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వెంకన్న భార్య సరస్వతి కొడుకు లక్ష్మినారాయణునితో కలిసి గురువు సుధీంద్ర ఉండలేను ఆశ్రయించి ఆయన ఆశీస్సులతో మైకంలోనే ఉంటూ శిష్యులకు పాఠాలు నేర్ప సాగాడు. కొంతకాలం తర్వాత సుధీంద్రులవారి ఆరోగ్యం మెరుగైంది. ఆచారం ప్రకారం యాదవేంద్రులు సంచారం నిమిత్తం దేశాటనకు బయలుదేరి వెళ్ళిపోయారు. రెండుమూడు సంవత్సరాల తర్వాత సుధీంద్ర ఉంది ఆరోగ్యం మళ్ళీ క్షీణించ సాగింది. మూల రాములు పూజకు భంగం ఏర్పడు తుందని సుధీంద్రులు మదనపడసాగారు. ఆతర్వాత శ్రీరామచంద్రుడు సుధీంద్ర ఉలుకు కాలంలో కనిపించి వెంకన్నను తన పూజకు వినియోగించాలని ఆదేశించారు.



అదే సమయంలో చదువులతల్లి శార్వాణి వెంకన్నను తన పూజకు వినియోగించాలని ఆదేశించారు. అదే సమయంలో చదువుల తల్లి శార్వాణి వెంకన్నకు కాలంలో కనిపించి సన్యాసం స్వీకరించి ధర్మాన్ని అభివ ృద్ధి చేయమని ఆదేశించింది. గురుశిష్యులు స్వప్న వ ృత్తాంతాలను వివరించుకున్నారు. శిష్యుడు వెంకన్న సన్యాసం స్వీకరించేందుకు సమ్మతించాడు. కొడుకు లక్ష్మినారాయణ ఉందని ఉపనయనం వైభవంగా నిర్వహించి భార్య సరస్వతి తో తాను సన్యాసం స్వీకరించనున్నట్లు వెంకన్న తెలిపారు. మాటరాని సరస్వతి భర్త నిర?యాన్ని ఒప్పుకుంది. కొడుకును భార్యను భువనగిరిలో వదిలి వెంకన్న సన్యాసం స్వీకరించేందుకు సమ్మతించాడు. కొడుకు లక్ష్మినారాయణుని ఉపనయనం వైభవంగా నిర్వహించి భార్య సరస్వతితో తాను సన్యాసం స్వీకరించనున్నట్లు వెంకన్న తెలిపారు. మాటరాని సరస్వతి భర్త నిర?యాన్ని ఒప్పుకొంది. కొడుకును భార్యను భువనగిరిలో వదిలి వెంకన్న గురువు సన్నిధికి చేరుకొన్నాడు. క్రీ.శ. 1623వ సంవత్సరంలో రుధిరోద్గారి నామసంవత్సరం ఫాల్గుణ మాసంలో శుక్లపక్ష విదియ తిథీయంలో వెంకన్న సన్యాసం స్వీకరించి శ్రీ రాఘవేంద్ర యతీంద్రులుగా అవతరించారు. కుంభకోణం లోని మధ్వమఠంలో మూల రాముని నిత్యపూజలకు అంతరాయం ఏర్పడకుండా మఠాధిపత్యాన్ని శ్రీ రాఘవేంద్రులకు అప్పగించారు సుధీంద్ర ఉలవచారు. కొద్దిమాసముల అనంతరం హంపిలో సుధీంద్రులు బ ృందావనం ప్రవేశం చేశారు. భర్త సన్యాసం స్వీకరించిన వార్త తెలిసి సరస్వతి ఆత్మహత్య చేసుకొని ఆత్మగా శ్రీరాఘవేంద్రుల ముందు మోకరిల్లింది. పూర్వాశ్రమంలో ఆమె తనకు చేసిన సేవలను గ్రహించిన రాఘవేంద్రులు కమండలంలోని మంత్రి జలాన్ని సరస్వతి ఆత్మపై చల్లారు. ఆత్మహత్యాపాతకం తొలగిపోయి సరస్వతి ఆత్మ ఉత్తమ లోకాలకు తరలి పోయింది. గురువు సుధీంద్రుల బ ృందావన ప్రవేశం తెలుసుకొన్న యాదవేంద్రులు కుంభకోణం చేరుకొన్నారు. రాఘవేంద్రులు మఠాధిపత్యం స్వీకరించమని యాదవేంద్రులను కోరగా ఆయన సున్నితంగా తిరస్కరించి రాఘవేంద్రులకే పీఠాన్ని ఒదిలి మధుమతి అను గ్రామంలో భౌతిక కాయాన్ని వదిలి వెళ్ళారు. అనేక గ్రంథాలు రాశారు. అనేక మహిమలు చూపారు. కందనాతి గ్రామానికి చెందిన వెంకన్న అను యువకుని కరుణించి ఆపదలో తనను తెలుసుకోమని అభయం ఇచ్చారు. చదువురాని వెంకన్న అడవిలో కట్టెలు కొట్టుకొనుచుండగా అద్వాని నవాబు సిద్ధిమజూద్ ఖాన్ దారిలో రావటం అదే సమయంలో సైనికుడు ఒకడు నవాబుకు ఒక లేఖ ఇవ్వడం జరిగింది. నవాబుకు, సైనికులకు ఎవ్వరికీ చదువు రాదు. పరిసరాల్లో ఎవ్వరైనా ఉంటే తీసుకురమ్మని భటులను పంపడం జరిగింది భయంతో రాఘవేంద్రులను స్మరించుకొన్నాడు. వెంటనే లేఖలోని సారాంశాన్ని నవాబుకు తెలియజేశాడు. సంతోషపడింది నవాబు వెంకన్నను అదవాని(ఆదోని)కి దీవాన్ గా నియమించడం జరిగింది. శ్రీరాఘవేంద్రులు శిష్యుని వివాహానికి తన దగ్గర ఉన్న మ ృత్తికను ఇచ్చిన ఓ బ్రాహ్మణుని ఇంటిని పట్టి పీడిస్తున్న బ్రహ్మరాక్షసుని తరిమి వేసి ఆ ఇంటి యజమాని కూతురికి వివాహం చేయించాడు. కిరీటగిరి అను గ్రామంలో రఘునాథరాయుడనే దేశాయి ఒక్కగానొక్క చిన్న కొడుకు పెళ్ళి రసంలో పొడి మ ృతిచెందగా శ్రీరాఘవేంద్రుల వారు మంత్రాలయం చల్లి బాలుని సజీవునిగా చేశారు. మఠానికి చెందిన ముగ్గురు పండితులు రాఘవేంద్రరావు వారి ఆయుఃప్రమానాలను ఒకరు నూరు సంవత్సరాలని ఆయన రాసిన గ్రంథాల జీవితకాలం మూడువందల వాళ్ళని, సమాధిలో ఏడువందల సంవత్సరాల వరకు సజీవుడై తన



భక్తులను ఆదుకుంటానని సెలవిచ్చాడు. రాఘవేంద్రుల మహిమలకు అబ్బురపడి శిష్యునిగా చేరిన ఆదీవాన్ నవాబు సిద్ధిమజూద్ ఖాన్ కానుకగా ఇచ్చిన మంచాలు గ్రామంలో తాను ప్రహ్లాదరాయలుగా ఉన్న సమయంలో యజ్ఞం చేసిన ప్రాంతంలో తవ్వించాడు. అద్వాని దీవాన్ వెంకన్న చేత శ్రీరామచంద్రుడు సీతాణ్వేషణకై వస్తూ తుంగభద్ర నదీ తీరంలో మాధవరం గ్రామ సమీపంలో తాను సేదతీరిన నల్లగుండును బ ృందావనంగా తయారు చేయించారు. మంచాలు గ్రామదేవత అయిన మాంచాలమ్మను ప్రసన్నం చేసుకొని ముందు పూజలు ఆమెకే జరుగుతాయని తెలిపారు. క్రీస్తుశకం 18వ శతాబ్ధంలో మంత్రాలయం మఠం ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి వచ్చిన మెట్రోకు లీలగా శ్రీరాఘవేంద్రులు కనిపిస్తూ ప్రత్యక్షంగా మాట్లాడినట్లు మన్రో తన స్వీయచరిత్రలో వ్రాసుకొన్నారు. ఈ కారణంగా మఠం ఆస్తులు ఎప్పటికీ స్వాధీనం చేసుకోని విధంగా ఉత్తర్వులు జారీ చేయటం జరిగింది. ఇలా జగద్గురువు శ్రీరాఘవేంద్రులవారు ఎన్నో మహిమలను చూపుతూ నమ్మిన వారికి కామధేనువై, కొలిచిన వారికి కల్పవ ృక్షమై విరాజిళ్ళుతున్నాడు. ప్రతి యేటా ఆగష్టులో శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు వైభవంగా నిర్వహించ బడుతున్నాయి. ప్రస్తుతం శ్రీ మఠం పీఠాధిపతులుగా శ్రీసుభదేంద్రతీర్థులవారు కొనసాగుతున్నారు. శ్రీరాఘవేంద్రస్వాముల వారి మ ృత్తికా బ ృందావనాలు దేశం నలుమూలల ఏర్పాటు చేయబడ్డాయి. శ్రీ మఠం పీఠాధిపతులు గా కొనసాగుతున్న శ్రీసుభుదేంద్ర తీర్థులు కొనసాగుతున్నారు. ఈయన నేత ృత్వంలో శ్రీరాఘవేంద్రస్వామి మఠం అనూహ్యమైన కట్టడాలతో ప్రపంచ ప్రజల ద ృష్టిని ఆకర్షిస్తోంది. శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం ప్రజలు కోకొల్లలుగా మంత్రాలయం పుణ్యక్షేత్రం దర్శనార్థం వచ్చే భక్తులతో మంత్రాలయం నిరంతరం కిటకిటలాడుతోంది.



## పోరాట వీరుడు వడ్డే ఓబన్నకు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**నంద్యాల ప్రతినిధి. జనవరి 22 . పల్లె వెలుగు :**పోరాట వీరుడు వడ్డే ఓబన్నకు నంద్యాల జిల్లాలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నంద్యాల జిల్లా వడ్డెర సంఘం కార్యాలయంలో ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లా వెంకటేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగుల గోపాలు బుధవారం ఆయన ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ బ్రిటిష్ వారి నిరక్షత్యాన్ని ఎదిరించిన స్వాతంత్ర సమరయోధుడు తెల్ల దొరల అక్రమ పన్ను వసూళ్లపై తిరుగుబాటు చేసిన దిశాలి వడ్డే ఓవన్న మండలాల పరిధి లో ఎక్కడన్నా ఒడెర్లంతా అక్కడ బాధ్యత తీసుకొని వడ్డే ఓమన్న




పోరాటాలు గుర్తించి మండలాలలో గాని జిల్లాలో గాని స్థలం కేటాయించి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వడ్డెర సంఘం నాయకులు అంతా కోరుకుంటున్నారు.

## మంత్రాలయం ఎస్సైగా శివాంజల్

**మంత్రాలయం(జనవరి22) మంత్రాలయం ప్రతినిధి పల్లె వెలుగు** మంత్రాలయంలో అక్రమ కార్యకలాపాలపై చర్యలు తప్పవని నూతన ఎస్సైగా భాధ్యతలు చేపట్టిన . శివాంజల్ విలేకరులతో మాట్లాడుతూ మంత్రాలయం పుణ్యక్షేత్రంలో సాంఘీక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపి అక్రమార్కులు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తి ఉండదన్నారు.అదే విధంగా మంత్రాలయం పవిత్రతకు భంగం కలిగించే వారిని వదిలి పెట్టమన్నారు. అక్రమ మద్యం, జూదం, వంటి ఇతర సాంఘీక కార్యక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తి లేదన్నారు.



# కేంద్ర బడ్జెట్ 2025తో యువతకు 85 వేల ఉద్యోగాలు.. కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడి




**నంద్యాల రూరల్, జనవరి 22 పల్లె వెలుగు**
వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రవేశ పెట్టనున్న కేంద్ర బడ్జెట్ చాలా స్పెషల్ అని చెప్పవచ్చు. ఎందుకంటే దేశ అభివృద్ధికి హీతోధికంగా తోడ్పడే కీలక ప్రాజెక్టులకు బడ్జెట్ లో కేటాయింపులు జరగనున్నాయి. తద్వారా దేశ ప్రగతి మునుముందుకు సాగడంతోపాటు.. పెద్ద ఎత్తున దేశ యువతకు ఉద్యోగాలు సైతం సృష్టించడం సాధ్యపడుతుంది..

**న్యూఢిల్లీ :** మరికొన్ని వారాల్లో కేంద్ర బడ్జెట్ 2025-26 రానుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈసారి కేంద్ర బడ్జెట్ ప్రకటనలో కీలక విషయాలు ప్రస్తావించనుంది. ముఖ్యంగా సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ మానుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్‌పై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఈ మేరకు తాజాగా సోషల్ మీడియాలో ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ పోస్ట్ పెట్టింది. అందులో సెమీకండక్టర్స్, డిస్‌ప్లే మాన్యుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్ అభివృద్ధి కోసం.. ప్రోగ్రామ్ సెమీకండక్టర్ ప్యాకేజింగ్, సెమీకండక్టర్ డిజైనింగ్ కంపెనీలకు మద్దతు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. 2021, డిసెంబర్ 15వ తేదీన ఆమోదించబడిన సెమికాన్ ఇండియా ప్రోగ్రామ్ ప్రపంచ సెమీకండక్టర్ పరిశ్రమలో భారత్ స్థానాన్ని బలోపేతం చేయడంలో గణనీయమైన పురోగతి సాధించింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం 16 సెమీకండక్టర్ డిజైన్ కంపెనీలకు, ఐదు సెమీకండక్టర్ ప్రాజెక్టులను ఆమోదించింది. ఈ ప్రాజెక్టులు మొత్తం రూ. 1.52 లక్షల కోట్ల పెట్టుబడిని ఆకర్షిస్తాయని అంచనా. అంతేకాకుండా, దేశ యువతకు ఈ ప్రాజెక్టుల ద్వారా దాదాపు 25 వేల ప్రత్యక్ష ఉద్యోగాలను, మరో 60 వేల పరోక్ష ఉద్యోగాలను సృష్టిస్తాయని అంచనా వేస్తున్నారు. ఇది దేశ సాంకేతిక శ్రామికశక్తిని పెంచడంలో కీలక మైలురాయిగా మారనుంది. సెమీకండక్టర్ల ప్యాకేజింగ్, డిజైనింగ్‌లో పాల్గొన్న కంపెనీలకు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలను అందించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. సెమీకండక్టర్స్, డిస్‌ప్లే తయారీకి భారత్‌ని గ్లోబల్ హబ్‌గా మార్చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఇది విస్తృత ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం పురోగతికి కూడా దోహదపడనుంది. ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రొడక్షన్-లింక్డ్ ఇన్సెంటివ్ (%శాా×%) పథకం కింద రూ. 6.14 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తిని, రూ. 3.12 లక్షల కోట్ల ఎగుమతులు చేసింది. ఇది ఈ రంగంలో 1.28 లక్షలకు పైగా ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించింది. య అంతేకాకుండా ఈ పథకం ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీ పవర్‌హౌస్‌గా భారత్‌ని బలోపేతం చేసింది. మునుముందు విక్షిత్ భారత్ సాధించడంలో కన్వర్జెన్స్, కమ్యూనికేషన్స్, బ్రాడ్‌బ్యాండ్ టెక్నాలజీస్ (%జజడదీు%) సాంకేతికతలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆశా భావం వ్యక్తంచేసింది. బలమైన పాలసీ ఫ్రేమ్‌వర్క్, పెట్టుబడులతో.. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ తయారీలో అగ్రగామిగా భారత్ ఎదగనుందని, ప్రపంచ సరఫరా చైన్‌కు, ఆర్థిక వృద్ధిని పెంపొందించడంలోనూ గణనీయంగా దోహదం చేయస్తుందని పేర్కొంది.

## నంద్యాల పారా స్పోర్ట్స్ సంఘం గౌరవాధ్యక్షులుగా డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి

### -ఈనెల 25వ తేదీన గురు రాజా స్కూల ˉ మైదానంలో దివ్యాంగుల క్రీడా పోటీలు



**నంద్యాల ప్రతినిధి. జనవరి 22 . పల్లె వెలుగు** నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష? అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో నంద్యాల పారా స్పోర్ట్స్ సంఘం గౌరవాధ్యక్షులుగా గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. డాక్టర్ దస్తగిరి రెడ్డి సంఘం గౌరవాధ్యక్షులుగా వ్యవహరించడానికి అంగీకరించినందుకు సంఘం కార్యవర్గం ధన్యవాదాలు తెలియ చేసింది. డాక్టర్ దస్తగిరి రెడ్డి దివ్యాంగుల క్రీడలు, సంక్షేమానికి తమ వంతు సహకారం ఇస్తామని తెలిపారు. ఈనెల 25వ తేదీ శనివారం ఎన్జీవోస్ కాలనీలోని గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానంలో దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని, 100, 200,400 ,800, 1500 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, డిస్కస్, జావలిన్, త్రో బాల్ అంశాలలో శారీరక, మానసిక, కంటిచూపు, మరుగుజ్జు దివ్యాంగులకు వివిధ వైకల్య క్యాటగిరిలలో క్రీడలు నిర్వహించి , ఈనెల 30వ తేదీ గుంటూరులో జరగనున్న రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో నంద్యాల తరఫున పాల్గొనే క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందని సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి క ృష?,ఎం.పీ.వి.రమణయ్య ప్రకటించారు. ఆసక్తిగల దివ్యాంగ క్రీడాకారులు శనివారం ఉదయం 10 గంటలకు పోటీలు నిర్వహించే స్థలానికి చేరుకోవాలని కోరారు.

# దశ తిరిగిందిరోయ్.. దండలు అమ్మిన తేనెకళ్ల సుందరికి సినిమా ఆఫర్..



**నంద్యాల రూరల్, జనవరి 22 పల్లె వెలుగు**
గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఎక్కడ చూసిన ఓ అమ్మాయి ఫోటోస్, వీడియోస్ చక్కర్లు కొడుతున్న సంగతి తెలిసిందే. కాటుక పెట్టిన తేనె కళ్ళు.. డస్కీ స్కీన్.. అందమైన చిరునవ్వు.. చూడగానే కట్టిపడేసే అందంతో మహాకుంభమేళాకు వచ్చిన ప్రజలను మంత్రముగ్దులను చేసింది. దీంతో ఆ అమ్మాయి ఓవర్ నైట్ సెన్సెషన్ అయిపోయింది. ప్రపంచంలో ఏమూల ఏం జరిగినా సోషల్ మీడియాలో క్షణాల్లో వైరలవుతున్న సంగతి తెలిసిందే. అంతేకాదు ఎంతోమందికి జీవితాన్ని ఇచ్చింది. ముఖ్యంగా నటనపై ఆసక్తి ఉండి సినీరం గంలోకి రావాలనుకునేవారికి ఎంతో ఉపయోగ పడింది. ఈ క్రమంలోనే గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఓ అమ్మాయి ఫోటోస్, వీడియోస్ తెగ వైరలవు తున్నాయి. కాటు దిద్దిన అందమైన తేనె కళ్లు.. డస్కీ స్కీన్, సింపుల్ హెయిర్ స్టైల్ తో మహా కుంభమేళాలో స్పెషల్ అట్రాక్షన్ అవుతుంది. ప్రస్తుతం ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న కుంభమేళాలో దండలు అమ్ముకుం టున్న ఆ అమ్మాయి అందానికి ఫిదా అయిన కొందరు. . వెంటనే తన ఫోటోస్ నెట్టింట షేర్ చేయ దంతో చాలా ఫేమస్ అయిపోయింది.ఆ అమ్మాయి పేరు మోనాలిసా. మధ్యప్రదేశ్ ఇండోర్ కు చెందిన ఆ అమ్మాయి కుంభమేళాలో దండలు అమ్ము కోవడానికి తన కుటుం బంతో కలిసి వచ్చింది.ఆమె తేనెకళ్లు.. చూడచక్కని రూపం చూసి ఫిదా అయిన కొందరు ఆ అమ్మాయి ఫోటోస్, వీడియోస్ సోషల్ మీడియాలో షేర్ చేయడంతో చాలా పాపులర్ అయ్యింది. చిన్నప్పటి నుంచి దండలు అమ్ముతూ తన తల్లిదండ్రులకు సాయం చేస్తుంది. ఈ క్రమంలోనే కుంభమేళాలో తన కుటుంబంతో కలిసి దండలు విక్రయిస్తున్న ఆ అమ్మాయి నెట్టింట పాపులర్ కావడంతో ఇప్పుడు ఆమెకు బాలీవుడ్ ఇండస్ట్రీలో సినిమా ఛాన్స్ ఇచ్చారట. డైరెక్టర్ సనోజ్ మిశ్రా త్వరలోనే ఆ అమ్మాయిని కలవనున్నారని టాక్. సనోజ్ మిశ్రా మాట్లాడుతూ.. మోనాలిసా రూపం.. ఆమె అమాయకత్వాన్ని చూసి తాను ఫిదా అయ్యాయని.. తనకు డైరీ ఆఫ్ మణిపూర్ చిత్రంలో ఛాన్స్ ఇవ్వాల నుకుంటున్నట్లు తెలిపారు. ఈ సినిమా కోసం ఇలాంటి అమ్మాయినే వెతుకుతు న్నానని.. ఇందులో రైతు కూతురి పాత్ర కోసం మోనాలిసా సెట్ అవుతుందని.. త్వరలోనే ప్రయాగ్ రాజ్ వెళ్లి ఆమెను కలవనున్నట్లు తెలిపారు. మోనాలిసాకు యాక్టింగ్ నేర్పిస్తామని అన్నారు. ఈ సినిమా ద్వారా బాలీవుడ్ స్టార్ రాజ్ కుమార్ రావు అన్నయ్య అమిత్ రావు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టనున్నట్లు టాక్.

## పెన్షన్ల వెరిఫికేషన్ నిష్పక్షపాతంగా నిర్వహించాలి

### -డిసేబుల్డ్ రైట్స్ వెలోర్ అసోసియేషన్ ఏపీ



**నంద్యాల బ్యూరో. జనవరి 22 . పల్లె వెలుగు** :సామాజిక పింఛన్ల అనర్హత పేరిట ఈనెల 23వ తేదీ నుంచి 6000 పెన్షన్లపై పొందుతున్న వారికి తనిఖీ చేయడం కొనసాగుతున్న నేపథ్యంలో ఫేక్ సర్టిఫికెట్లతో పెన్షన్లు తీసుకుంటున్న నకిలీ వికలాంగుల పెన్షన్లను తొలగించి, అర్హులైన దివ్యాంగులకు పెన్షన్లను తొలగించకుండా న్యాయం చేయాలని డిసేబుల్డ్ రైట్స్ వెలోరే అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి ప్రభుత్వాన్ని కోరారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్లు వెరిఫికేషన్ పేరుతో నకిలీ వికలాంగుల ఫేక్ సర్టిఫికెట్లను తొలగించి అర్హులైన వికలాంగుల కు పింఛన్లు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నందుకు స్వాగతిస్తున్నామని, కాకపోతే దివ్యాంగుల పెన్షన్ వెరిఫికేషన్ అనేది నిష్పక్షపాతంగా, చిత్తశుద్ధితో నిర్వహించాలన్నారు. నంద్యాల మరియు చుట్టుపక్కన మండలాల్లోని మానసిక వికలాంగులకు పెన్షన్ వెరిఫికేషన్ ఆదోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో నిర్వహించడంపై మానసిక వికలాంగులతో పాటు వారి తల్లిదండ్రులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, దాదాపుగా నంద్యాల నుండి నాలుగు గంటల ప్రయాణంతో అవస్థలు పడుతున్నారన్నారు. నంద్యాల జిల్లా అయినప్పటికీ జిల్లా స్థాయిలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో మానసిక వికలాంగులకు పింఛన్ల పునః పరిశీలన కార్యక్రమం నిర్వహించడంలో అధికారులు విఫలమైనారు అన్నారు. 2016 వికలాంగుల చట్టంలో ఉన్న అంశాలలో భాగంగా అధికారులే దివ్యాంగుల వద్దకు ఆదోనిలో ఉన్న డాక్టర్స్ ను నంద్యాల జిల్లా ఆసుపత్రిలో పిలిపించి ఇక్కడ ఉన్న మానసిక వికలాంగులందరికీ ఇక్కడే పెన్షన్ల వెరిఫికేషన్ చేయాలని, అలాగే ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చిన డాక్టర్ల పైన కూడా చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారికి డీపీ. మస్తాన్ వలి పత్రికాముఖంగా కోరారు. అర్హులైన దివ్యాంగులకు ఎవరికైనా అన్యాయం జరిగినా వారి తరఫున న్యాయపోరా టం చేయడానికి డిసేబుల్డ్ రైట్స్ వెలోరే అసోసియేషన్ ఏపీ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎల్లయ్య, సభ్యులు ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా నేరాల సంఖ్య తగ్గింది







**-నంద్యాల అధికారులతో డీజీపీ ద్వారకా తిరుమల రావు సమీక్ష**
**-నేరాల నియంత్రణలో జిల్లా పోలీసుల పనితీరును అభినందించిన డిజిపి**
**-మున్ముందు మంరింత సూార్తితో పనిచేయండి**




**నంద్యాల ప్రతినిధి. జనవరి 22 పల్లె వెలుగు** ):ఆంధ్రప్రదేశ్ డీజీపీ ద్వారకా తిరుమలరావు జిల్లా పోలీస్ కార్యాలయంలో కానారేన్స్ హాల్లో అధికారులతో నేరాల పరిస్థితిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా డీజీపీ ద్వారకా తిరుమలరావు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయానికి రాగానే కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ,జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పునాగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం జిల్లా సాయుద బలగాలనుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సమీక్షా సమావేశంలో ముందుగా జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా నంద్యాల జిల్లాలో నేరాల నియంత్రణకు తీసుకున్న చర్యల గురించి డీజీపీ కి వివరించారు. ఈ సంధర్భంగా డీజీపీ మాట్లాడుతూ వివిధ రకాల నేరాల నియంత్రణలో పోలీసు అధికారులు తీసుకున్న చర్యలు సతాలీతాలను ఇస్తున్నాయని,నేరాల నియంత్రణలో పోలీసు అదికారులు వారి సిబ్బంది క ృషి అభినందనీయమని ప్రశంసించారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా నేరాల సంఖ్య తగ్గిందన్నారు. ప్రస్తుతం నేరాలు అదుపులో ఉన్నాయన్నారు. ముఖ్యంగా పోలీస్ అధికారులు, సిబ్బంది సైబర్ నేరాలు,ముఖ్యమైన కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని, నేరాల నియంత్రణకు ఎప్పటికప్పుడు పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. నిబద్ధతగా పనిచేసి జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షించాలని ఆదేశించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు అసాంఘిక శక్తులను అడ్డుకునేందుకు టెక్నాలజీని ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో డ్రోన్స్, సీసీ కెమెరాలు వాడుతున్నామన్నారు. నేరాలు జరిగే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన నేరస్తులను కనుగొనడం జరుగుతుందని మరియు జిల్లాలో ఫింగర్ ప్రింట్ యూనిట్ బలోపేతం చేయడం ద్వారా వివిధ రకాల కేసులలో నేరస్తులను కనుగొని కేసులను ఛేదించడం జరిగిందని తెలియజేశారు. క్రైమ్ డిటెక్షన్ లో సిసి ఫుటేజ్ ఆధారాలు చాలా కీలకపాత్ర పోషిస్తాయని, వీటి కోసం రాష్ట్రంలో 18 వేల సిసి కేమరాలను ఏర్పాటు చేశామన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా లక్ష కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిజిపి తో పాటు కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా , అడిషనల్ ఎస్పీ చంద్రబాబు , నంద్యాల ఎస్డీపిఓ మంద జావళి ఆలోన్స్ , డీఎస్పీలు రవికుమార్,శ్రీనివాస్ జిల్లా ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



## ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణ ప్రచారంపై స్పందించిన టీజీఎస్ఆర్టీసీ

తెలంగాణలో ఆర్టీసీ డిపోలను ప్రైవేటీకరణ చేస్తారంటూ ప్రచారం సాగుతోందని, ఇందులో ఎలాంటి వాస్తవం లేదని టీజీఎస్ఆర్టీసీ స్పష్టం చేసింది. డిపోల ప్రైవేటీకరణ దుష్ప్రచారాన్ని ఖండించింది. రాష్ట్రంలోని డిపోల కార్యకలాపాలు అన్నీ ఆర్టీసీ ఆధీనంలోనే ఉంటాయని వెల్లడించింది. ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు పేరిట ఆర్టీసీ డిపోలను ప్రైవేటీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో టీజీఎస్ఆర్టీసీ స్పందించింది. ఎలక్ట్రికల్ బస్సుల మెయింటెనెన్స్, ఛార్జింగ్ మాత్రమే ఆయా బస్సుల కంపెనీలు నిర్వహిస్తాయన్నారు. మిగిలిన అన్ని కార్యకలాపాలు ఆర్టీసీ ఆధ్వర్యంలోనే జరుగుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు కాలుష్యాన్ని తగ్గించేందుకు ఈవీ పాలసీని అనుసరించి ఎలక్ట్రిక్ బస్సులను తీసుకువస్తామన్నారు.

# మైనారిటీల ఆర్థికాభివృద్ధికి రాయితీ రుణాలు

**-రాష్ట్రంలో49218 మంది లబ్ధిదారులకు చేయూత**

**-2024-2025 కు రూ.326 కోట్లు ఖర్చు**

**-రాష్ట్ర ప్రభుత్వ రాయితీ 50% రూ.152.50 కోట్లు**

**-బ్యాంకుల ద్వారా మిగతా 50% లబ్ధిదారులకు**

**-నైపుణ్య శిక్షణ ఉపాధి కల్పనకు అదనంగా రూ. 21.07 కోట్లు**

**-మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు**

**-రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**అమరావతి . జనవరి 22 . పల్లె వెలుగు** ):రాష్ట్రంలోని మైనార్టీ వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, మైనార్టీల ఆర్థికాభివ ృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రణాళిక అమలుకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి అర్హత కలిగిన మైనార్టీలకు స్వయం ఉపాధి,నైపుణ్య, ఉపాధి కల్పన కోసం రూ.326 కోట్లు ఖర్చు చేసేందుకు, క్షేత్రస్థాయిలో అర్హత కలిగిన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు మైనారిటీ సంక్షేమ శాఖ చర్యలు చేపట్టిందని బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. మైనార్టీలకు రాయితీ రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం తరపున రూ.152.50 కోట్లు, వెచ్చింపుకు పాలనాపరమైన అనుమతులను జారీ చేస్తూ జీవో విడుదల చేసిందని తెలిపారు. మరో 50% రూ.152.50 కోట్లు రుణ మొత్తాన్ని బ్యాంకుల ద్వారా లబ్ధిదారులకు ఇవ్వనున్నట్లు తెలిపారు.నైపుణ్య శిక్షణ ఉపాధి కల్పనకు అదనంగా రూ. 21.07 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. బ్యాంకు లింకేజీ ద్వారా రాయితీ రుణాలను 19,790 మందికి, నైపుణ్య శిక్షణ ఉపాధి కల్పన ద్వారా 29,428 మందికి మొత్తం లబ్ధిదారులు 49,218 మంది ఆర్థిక అభివ ృద్ధికి కూటమి ప్రభుత్వం చేయూతను ఇవ్వబోతున్నట్లు వెల్లడించారు.

కేటగిరీల వారీగా రాయితీ రుణాల మంజూరులి

మైనార్టీల సంక్షేమ, ఆర్థిక అభివ ృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వార్షిక రాయితీ రుణ మంజూరు ప్రణాళికలో కేటగిరీల వారీగా రుణాలను మంజూరు చేయబోతున్నట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.స్వయం ఉపాధి కింద 19790 మంది లబ్ధిదారులకు వారు ఏర్పాటు చేసుకునే యూనిట్ల వారిగా మూడు విభాగాలుగా గుర్తించి రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు.ఇందులో 15000 మంది లబ్ధిదారులకు రూ.లక్ష లోపు రుణం, 3040 మంది లబ్ధిదారులకు రూ. 1 లక్ష నుండి రూ. 3 లక్షల వరకు,1525 మంది లబ్ధిదారులకు రూ. 3 లక్షల నుండి రూ. 5 లక్షల వరకు,225 మంది లబ్ధిదారులకు రూ. 8 లక్షలు ప్రకారం రుణం అందించనున్నట్లు తెలిపారు.ప్రతి స్కీమ్ లో కనీసం 40% మహిళలకు చోటు కల్పిస్తారు.రూ. లక్ష లోపు రుణాలు మంజూరులో కిరాణా, పాన్, చికెన్, మటన్, పండ్లు, కూరగాయలు స్టాల్స్ ఏర్పాటు, ఎలక్ట్రికల్ రిపేరీ, సైకిల్ షాప్ లో తదితర యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు రుణాలు ఇస్తారు.రూ. 1 లక్ష నుండి రూ. 3 లక్షల లోపు ఏసి, ఫ్రిడ్జ్ రిపేరీ, ఆటోమొబైల్ స్పేర్ పార్ట్స్, బ్యాటరీ సర్వీసింగ్, సెల్ ఫోన్ రిపేరీ, మటన్,చికెన్ షాప్ లు, చెప్పుల షాపులు, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీ పార్లర్ తదితర యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు రుణాలు అందిస్తారు.రూ. 3 లక్షల నుండి రూ. 5 లక్షల వరకు ఆటోమొబైల్ సెక్టార్, ట్రాన్స్ పోర్టు సెక్టార్, ఫ్యాబ్రికేషన్ సెక్టార్ తదితర యూనిట్ల ఏర్పాటుకు రుణాలు అందిస్తారు. ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా ఎదగాలనుకునే వారికి మండల కేంద్రాలు, పురపాలక, నగరపాలక కేంద్రాలలో ఉన్నవారికి జనరిక్ మందుల దుకాణాలు, ఆటోమొబైల్ యూనిట్లు, ఫిట్ నెస్ సెంటర్లు తదితర యూనిట్లు ఏర్పాటు చేసుకున్నందుకు రూ. 8 లక్షలు రాయితీ రుణం మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. మైనారిటీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి, నైపుణ్యాభివ ృద్ధి శిక్షణలో భాగంగా25,000 మందికి, మైనార్టీ మహిళలకు స్వయం ఉపాధి కింద టైలరింగ్, బ్యూటీషియన్,



ఫ్యాషన్ డిజైనింగ్ తదితర వాటిల్లో 3,428 మందికి, మైనార్టీ ఎంపవర్మెంట్ కింద ఆటోమొబైల్ సెక్టార్, ఈవెంట్ మేనేజ్మెంట్, ఫిజియోథెరపీ తదితర వాటిల్లో 1000 మంది మైనార్టీలకు,మొత్తం 29,428 మందికి శిక్షణ ఇవ్వబోతున్నట్లు మంత్రి ఫరూక్ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేత ృత్వంలో చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమానికి అప్పటి పాలకులు తూట్లు పొడిచారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన 6 నెలల కాలంలోనే అన్ని రంగాలలో పూర్తిగా భ్రష్టు పట్టి పోయిన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు చేస్తున్న క ృషితో అప్పటి సమస్యల పరిష్కారం వేగవంతంగా కొలిక్కి వస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం కోసం బడ్జెట్లో కేటాయింపులకు అనుగుణంగా వార్షిక ప్రణాళిక ప్రకారం నిధుల మంజూరు, తదుపరి అభివ ృద్ధి చర్యలు, ఆర్థిక చేయూతకు రాయితీ రుణాలు, మైనార్టీల ఆర్థిక అభివ ృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

## అప్పుల బాధ తాళలేక కౌలు రైతు ఆత్మహత్య,

**మృతుడి కళ్ళను దానం చేసిన కుటుంబ సభ్యులు,**






**ఆత్మకూరు జనవరి22 పల్లె వెలుగు** భూమిని కౌలుకు తీసుకొని అధిక దిగుబడులు పెట్టి పంటలు సాగు చేస్తే నష్టం రావడంతో అప్పుల బాధ తాళలేక సుందర్ రాజు. (28). అనే కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటనపాములపాడు మండలం భానుముక్కల గ్రామంలోచోటుచేసుకుంది, వివరాల్లోకి వెళితే పాములపాడుమండలం భానుముక్కల గ్రామానికి చెందిన సుందర రాజు అనే కౌలు రైతు కొంత భూమిని కౌలు కు తీసుకొని వ్యవసాయం చేసేవాడు, అయితే ప్రతి ఏటా వేలకు వేలు పెట్టుబడులు పెట్టి పంటలను సాగు చేస్తే ఆశించినంత పంట దిగుబడులు రాకపోవడంతో అప్పులు ఏటేటా అప్పులు పెరిగాయి, పంట దిగుబడి తగ్గి అప్పులు పెరగడంతో కుటుంబాన్ని ఏ విధంగా పోషించాలి అప్పులు ఎలా తీర్చాలి, తిరిగి పంటలు వేద్దామంటే చేతిలో చిల్లి గవ్వలేకపోగా అప్పు ఇచ్చేవారు కూడా లేకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై గత కొన్ని రోజులుగా ఆవేదన చెందేవారని కుటుంబ సభ్యులు తెలిపారు, అయితే అప్పులు ఎక్కువ కావడంతో దిక్కుతోచని స్థితిలో గడ్డి మందుసేవించిఆత్మహత్యకు ప్రయత్నించారు, విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటా హుటి న చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు, చికిత్స పొందుతూ కోలుకోలేక బుధవారం మ ృతి చెందిన బాధను కూడా ఇతరులకు సహాయం చేయాలని ఆలోచన రావడంతో రెడ్ క్రాస్ సొసైటీకి కళ్ళు దానం చేసి మానవత్వానికి చాటుకున్నారు, ఇతరులకు చూపు నందించాలని కళ్ళను దానం చేయడంతో మ ృతుడి కుటుంబ సభ్యులను రెడ్ క్రాస్ సొసైటీ వారు అభినందించారు, మ ృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు, ప్రభుత్వం మ ృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు,

## యూరియా కొరత పై జేసీ దృష్టికి

**-రెండవ పంటకు యూరియా కొరత లేకుండా చేస్తా**

**-మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి**



**నంద్యాల ప్రతినిధి. జనవరి 22 . పల్లె వెలుగు** నంద్యాల పార్లమెంటు పరదిలో యూరియా కొరత సమస్యను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ విషు? చరణ్ ద ృష్టికి సీనియర్ న్యాయవాది,మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డీ తులసిరెడ్డి కోరారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జేసీ నీ కలిసి యూరియా సమస్య,వేరు శనగ రైతుల సమస్యలు ఆయన ద ృష్టికి తీసుకొచ్చారు.జాయింట్ కలెక్టర్ విషు? చరణ్ యూరియా,వేరు శనగ రైతుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నంద్యాల, గోస్పాడు,మహానంది,బండి ఆత్మకూరు,ఆళ్లగడ్డ,బనగానపల్లి,గడివేముల తదితర ప్రాంతాల్లో యూరియా కొరత అధికంగా ఉందన్నారు.కూటమి ప్రభుత్వం లో నేటికీ ఇబ్బందులు లేకపోవడం,సకాలంలో వర్షాలు పడటంతో రైతుల కళ్ళలో ఆనందం కనిపిస్తుందని అన్నారు.గత ప్రభుత్వ హయంలో వర్షాలు పడకపోవడంతో ఒక ఏడాది రైతులు పంటలు వేసుకోలేని పరిస్థితి ఎదురైందని అన్నారు.ఈ ఏడాది నీళ్లు పుష్కలంగా ఉండడంతో రైతన్నలు రెండవ పంటకు సిద్దం అయ్యారని అన్నారు.రైతులు అధిక సంఖ్యలో రెండవ పంటకు సిద్దం కావడంతో తగినంత యూరియా లేక ఇబ్బందులు పడుతుండడంతో జేసీ ద ృష్టికి తీసుకొని వెళ్లడంతో సానుకూలంగా స్పందించారన్నారు.క ృష? పట్నంలో 9 వేల టన్నుల యూరియా ఉండడంతో వ్యవసాయ అధికారులతో మాట్లాడి యూరియా ఇక్కడికి తెప్పించేందుకు ఒకే చెప్పారన్నారు.ప్రతి గ్రామంలో రైతులు యూరియా,డి.ఏ. పి కోసం ఇబ్బందులు పడకుండా ముందస్తుగానే యూరియా అధిక మొత్తంలో వచ్చేందుకు క ృషిచేస్తున్నానని అన్నారు.కె. సి.కెనాల్,తెలుగు గంగ,బోర్ల క్రింద పంటలు సాగుచేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.అనంతరం మార్క్ ఫెడ్ కార్యాలయం కు వెళ్లి అధికారి హరినాథ్ రెడ్డి తో మాట్లాడి రైతులకు యూరియా సమస్య లేకుండా ప్రతి గ్రామంలో రైతులకు యూరియా అందరికీ చేరే విధంగా చూడాలన్నారు.ఆయన వెంట రైతులు భూపాల్ రెడ్డి,గోవిందా రెడ్డి,సత్యం రెడ్డి,ఫరూఖ్,షఫీ ఉల్లా,మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ.



**వెలుగోడు జనవరి 22 పల్లె వెలుగు** పుట్టినరోజు నాడు వేడుకలు చేసుకోవడం కన్నా , ప్రజాసేవ చేయడము తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, సీనియర్ జర్నలిస్ట్ , జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ రఘు రాముడు యాదవ్ పేర్కొన్నారు. వెలుగోడు పట్టణంలోని క్రాంతి దివ్యాంగుల పాఠశాల నందు తన 60వ పుట్టినరోజు వేడుకలను దివ్యాంగ విద్యార్థుల మధ్య జరుపుకున్నారు. ప్రతి ఒక్కరూ తనకు చేతనైన సేవ చేయడం అలవర్చుకోవాలని రఘు రాముడు అన్నారు. ఈ సందరరేగా లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం.ఎఫ్ ఇమ్మానియేల్ రఘురాముడును పూలమాల శాలువాతో సత్కరించారు. జర్నలిస్టుగా, బీసీ సంఘం నాయకుడుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని , తన వార్తల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయడంలో సఫలీక ృతులయ్యారని అన్నారు. పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను ఉచి తంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రాంతి దివ్యాంగుల పాఠశాల కార్యదర్శి జాకీర్ హుస్సేన్, యాదవ సంఘం నాయకుడు నాగేశ్వరావు యాదవ్ , విలేకరులు రాఘవేంద్ర, చంద్రశేఖర్ , సాబీర్ హుస్సేన్ నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సబ్సిడీతో సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి దరఖాస్తులు ఆహ్వానం

**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 22 పల్లె వెలుగు** తిరుపతి నగరంలో సొంత స్థలం కలిగి ఉండి ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద ప్రభుత్వ సబ్సిడీ ద్వారా సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి తిరుపతి నగరంలో అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తిరుపతి నగరపాలక కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరంలో సొంత స్థలం కలిగి ఉండి %ూహీూ% 2.0 పథకం కింద ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా 2 లక్షల 50 వేల ప్రభుత్వ సబ్సిడీ ద్వారా సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి ఆసక్తి ఉన్న లబ్ధిదారులు మీ దగ్గరలో ఉన్న సంబంధిత వార్డు సచివాలయం లో అమెనిటి సెక్రెటరిని కలసి, లబ్ధిదారుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, పాన్ కార్డు, కులం సర్టిఫికెట్, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్, ల్యాండ్ డాక్యుమెంట్స్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ తదితర పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.



## బోయరేవులలో పొలం పిలుస్తుంది కార్యక్రమం..

**రబీ వరి నారుమడులలో చేపట్టాల్సిన యాజమాన్యం..**

**ఏఓ పవన్ కుమార్...**



**వెలుగోడు జనవరి 22 పల్లె వెలుగు** వెలుగోడు మండలం బోయరేవుల గ్రామంలో వరి నారుమడులను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పరిశీలించారు.

వారు మాట్లాడుతూ నీటి సౌకర్యం ఉన్న చోట రైతులు ఇప్పటికే వరి నారుమడులు పోసుకున్నారు, కొన్ని ప్రాంతాల్లో నేరుగా వెదజల్లరు అయితే రాత్రి పూట ఊషో?గ్రతులు పడిపోతున్నాయి, ఈ ప్రభావం వరినారుమడులపై పడే అవకాశం ఉందని, చల్లగాలులు మంచు నుండి నారును సంరక్షించుకుంటే ఆరోగ్యంగా పెరిగి సకాలంలో చేతికి అందుతుంది. ఇందుకు నారుమడి పోసేటప్పటి నుండి నారును ప్రధాన పొలంలో నాటే వరకు రైతులు తగిన మెళకువలు పాటించాలని ఏఓ రైతులను సూచిస్తున్నారు. ఒక ఎకరా నారుమడికి నత్రజని 2 కిలో భాస్వరం 2 కిలో పొటాష్ 1 కిలో పశువుల ఎరువు లేదా వర్మీ కంపోస్ట్ 2 క్వింటాలు నత్రజని 1 కేజీ మ్యాంకోజెబ్ ం కార్బెండిజమ్ 2 గ్రా జింకు దాతు లోపం నివారణ ఎకరా నారుమడికి జింక్ సల్ఫేట్ 500 గ్రా. వేసుకోవాలని ఏఓ పవన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవోతో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది సుధారాణి, అరాత్ పలువురు రైతులు పాల్గొన్నారు.



## నరహరి తీర్థుల బృందావనానికి అభిషేకాలు, పూజలు నిర్వహిస్తున్న పీఠాధిపతులు

ఈరోజు, శ్రీ నరహరి తీర్థుల పవిత్ర ఉత్తరారాధన హెచ్.హెచ్. శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ వారి దివ్య మార్గదర్శకత్వంలో మరియు సమక్షంలో జరిగింది.

శ్రీ నరహరి తీర్థుల బ ృందావన సన్నిధానాన్ని హెచ్.హెచ్.శ్రీ స్వామీజీ దర్శించుకుని ఎంతో భక్తిశ్రద్ధలతో ఉత్తరారాధన క్రతువులను నిర్వహించారు.

దీని తరువాత సంస్థాన పూజా కార్యక్రమం జరిగింది, ఈ సందరరేగా శ్రీ నరహరి తీర్థుల బ ృందావనంలో సంస్థాన విగ్రహాలను శాస్త్రోక్తంగా ఉంచారు.

అనంతరం హెచ్.హెచ్.శ్రీ స్వామీజీ ప్రతి ఒక్కరికీ ఫలమంత్రక్షేత్రాన్ని అందించి ఆశీర్వదించారు.



# తిరుపతి నగర అభివృద్ధికి కలసికట్టుగా పనిచేద్దాం.





## అభివృద్ధి నిధులు మంజూరు చేయిస్తా - ఎమ్మెల్యే ఆరణి.

**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 22 పల్లె వెలుగు**

తిరుపతి నగర అభివ ృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం అధికప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. స్మార్ట్ సిటీ పనుల పూర్తికి రాష్ట్ర వాటా కింద రావాల్సిన నిధులను వీలైనంత త్వరగా ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. బుధవారం స్మార్ట్ సిటీ, తుడా లో అభివ ృద్ధి పనులపై మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సమీక్ష నిర్వహించారు. 19 స్మార్ట్ సిటీ పనులు పెండింగ్ లో ఉండగా వీటి పూర్తి చేయడానికి నిధులు అవసరమని అధికారులు ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకొచ్చారు. తక్షణం 25 కోట్లు మంజూరు చేస్తే స్మార్ట్ సిటీ పెండింగ్ పనులు పూర్తవుతాయని అధికారులు ఆయనకు తెలిపారు. గత ప్రభుత్వం స్మార్ట్ సిటీ పనులకు సంబంధించి కేంద్రం వాటాకు సమానంగా రాష్ట్ర వాటా ఇవ్వకుండా చేతులెత్తేయడం తో పనుల్లో జాప్యం చోటుచేసుకుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఎన్డీఏ కూటమి ఏర్పాటైన వెంటనే 15వ ఆర్థిక సంఘం నిధుల కోసం పెండింగ్ లో ఉన్న రాష్ట్ర వాటాను చెల్లించడంతో మున్సిపల్ శాఖకు కేంద్రం నిధులు విడుదల చేసిందని ఆయన చెప్పారు. స్మార్ట్ సిటీ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రావాల్సిన నిధులపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ద ృష్టికి తీసుకెళ్ళినట్లు ఆయన తెలిపారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఆయన చెప్పారు. శెట్టిపల్లి భూ సమస్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చొరవతో అతి త్వరలో పూర్తిగా పరిష్కారమౌతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర?యంతో శెట్టిపల్లిని మున్సిపల్ కార్పోరేషన్ లో కలిపిందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం శెట్టిపల్లి అభివ ృద్ధిని ద ృష్టిలో ఉంచుకుని తుడా పరిధిలోకి తిరిగి తీసుకొస్తోందని ఆయన చెప్పారు. తిరుపతి అభివ ృద్ధి సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకుని నెలలో ఒక రోజు నగర అభివ ృద్ధిపై సమీక్షించి సమన్వయ లోపం లేకుండా చూస్తే బాగుంటుందని ఆయన అధికారులు సూచించారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ తో పార్కులు అభివ ృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. రాయలచెరువు రోడ్డు రైతు బజార్ ను ఆనుకుని నిర్మిస్తున్న తుడా టవర్స్ ను త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, తుడ సెక్రటరీ వెంకటనారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీర్లు క ృషా?రెడ్డి, శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ జి.ఎం.చంద్రమౌళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, తిరుపతి నగరపాలక సంస్థ, తుడా ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

# నాణ్యతలో రాజీ పడకుండా రోడ్లు , డ్రైనేజీలు నిర్మించండి





## -సిసి రోడ్లకు , డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసి ప్రారంభం -మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల బ్యూరో. జనవరి 22 పల్లె వెలుగు**):నంద్యాల : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టణాలలో , గ్రామాలలో అభివ ృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని 37 వార్డు నందమూరి నగర్ మరియు 38 వార్డు వైయస్సార్ నగర్ లో నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్లను మరియు డ్రైనేజీలను టెంకాయ కొట్టి వాటిని ప్రారంభించడం జరిగింది మరియు అక్కడ ఉన్నటువంటి ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు .ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో పట్టణాలలో గాని గ్రామాలలో గాని అభివ ృద్ధి అన్నది కనిపించలేదన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకనే పట్టణాలకు , గ్రామాలకు మహార్దశ వచ్చిందని రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొస్తామని మంత్రి ఫరూక్ తెలిపారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీపడేదే లేదని నాణ్యతమైన నిర్మాణం జరగాలని కాంట్రాక్టర్లకు తెలియజేసిన . అనంతరం ప్రజలు నుంచి తెలుసుకున్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు . నూతన రోడ్లు రావడంతో నందమూరి నగర్ ప్రజలు మరియు వైయస్సార్ నగర్ ప్రజలు మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి క ృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబునిసా , దేరెడ్డి శివనాగిరెడ్డి , తాటికొండ మహేష్ , మరాఠీ సూరి , నందం బాబురావు , గిరినాథ్ సెంటర్ నాగేశ్వరరావు , టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు , మిద్దె చిన్న ఉసేని , మండ్ల గురప్ప , కౌన్సిలర్లు కండే శ్యామ్ సుందర్ లాల్ , నాగార్జున , జైనాబి , శ్రీదేవి , మహబూబ్ వలి , మామిడి నాగరాజు కుమార్ , మాజీ కౌన్సిలర్ మామిడి ఉషారాణి , తాటికొండ బుగ్గ రాముడు , హిమమ్ హుస్సేన్,వడ్డే నాగేంద్ర, ఉమాకాంతయ్య, బాబు రావు, ఖలీల్, కసిరెడ్డి ప్రసాద్ రెడ్డి, రమణ, కోటి, రాఘవేంద్ర , సౌభాగ్య వతి, పాస్టర్ సురేష్ కుమార్, కరుణామయ స్కూల్ కరస్పాండెంట్ దండే దస్తగిరి , దండే నరేష్ , ఇజ్రాయిల్ పాస్టర్, పాల్ జోసెఫ్ పాస్టర్ , ఉప్పరి సురేష్ కుమార్ , షేక్ మున్న , బద్రిశెట్టి రవి , వేణు మరియు మున్సిపల్ సిబ్బంది , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ కె.వెట్రిసెల్వి..




## వ్యాధి నిర్ధారణ పరీక్షలను సద్వినియోగం చేసుకోండి..

**ఏలూరు చీఫ్ బ్యూరో,జనవరి 22: పల్లె వెలుగు**

ఇంటింటి సర్వేలో భాగంగా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి సకాలంలో చికిత్స అందించాలని, వ్యాధిని సమూలంగా నిర్మూలించాలని ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 2వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహించే కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ, జాతీయ ఆరోగ్య మిషన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్తంగా కుష్టు వ్యాధిపై ప్రచురించిన అవగాహన పోస్టర్లు, కరపత్రాలను బుధవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా ఫిబ్రవరి 2వ తేది వరకు జిల్లాలో కుష్టు వ్యాధి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని "కుష్టు" వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాడంలో భాగస్వామ్యం కావాలన్నారు.

కుష్టు వ్యాధి నివారణకు ప్రభుత్వ పరంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు. కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న రోగులను ముందుగానే గుర్తించి సకాలంలో వైద్య సహాయం అందించగలిగితే వ్యాధిని త్వరితగతిన నివారించ వచ్చునన్నారు. కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ఫిబ్రవరి 2వ తేది వరకు మెడికల్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చర్మంపై స్పర్శ, నొప్పి, దురదలేని మచ్చలు, చెవులపై, వీపుపై, ఎదపై నొప్పిలేని బుడుపులు, నొప్పిగావున్న నరములపై లక్షణాలకు అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో చికిత్స అందించబడుతుందన్నారు.

కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. మాలిని, జిల్లా కుష్టువ్యాధి నివారణ అధికారి డా. ఎమ్. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత మాధవీలతకు ఘన సన్మానం



**నంద్యాల ప్రతినిధి. జనవరి 22 . పల్లె వెలుగు** :2025 జాతీయ ఉత్తమ మహిళా ప్రతిభా అవార్డును అందుకున్న బాల అకాడమీ పాఠశాల ప్రిన్సిపల్ మాధవీలతని రవి కిండర్ గార్టెన్ పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన సభలో దండె.దస్తగిరి (రాయలసీమ ఏపీపీఎస్ఎ రీజియన్ ప్రెసిడెంట్ )పడకండ్ల. సుబ్రహ్మణ్యం( కోఆప్షన్ కౌన్సిలర్ రవికిండర్ గార్టెన్ కరెస్పాండెంట్) ఎం.జి.వి.రవీంద్రనాథ్ (రవీంద్ర ఎడ్యుకేషనల్ కరెస్పాండెంట్ బాల అకాడమీ)రవి కిండర్ గార్టెన్ ఉపాధ్యాయ బ ృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దండె.దస్తగిరి మాట్లాడుతూ నిరంతరం శ్రమిస్తే విజయం లభిస్తుందని తెలిపారు. బాల అకాడమీ రవీంద్రా విద్యాసంస్థల కరస్పాండెంట్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ క్రమశిక్షణతో ఉన్న విద్య సంస్కార వంతుల్ని చేస్తుంది అని తెలియజేశారు రవికిండర్ గార్టెన్ కరస్పాండెంట్ పడకండ్ల. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అలుపెరగక చేసే ప్రయత్నం సత్ఫలితాలను ఇస్తుందని తెలియజేసారు అవార్డు గ్రహీత బాల అకాడమీ ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ బాల్య వివాహం చేసుకొని క ృషితో విద్య నేర్చుకుని కట్టుబాట్లను ఎదిరించి బాలికా విద్య కోసం నిరంతరం శ్రమించి అవమానాలను ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని స్త్రీల జీవితంలో వెలుగులు నింపిన మహిళా మూర్తి సావిత్రిబాయి పూలే ఆ మహిళా మూర్తి జన్మదినం రోజున ఈ అవార్డును అందుకోవడం చాలా ఆనందాన్ని కలిగించిందని అన్నారు. అందరి ప్రోత్సాహం సహాయం నాకు మరింత బలాన్ని చేకూర్చిందని కర్తవ్యాన్ని బాధ్యతను మరింత బలోపేతం చేసుకోవాలని ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని తెలుసుకున్నాని అన్ని రంగాలలో తమ సత్తా చాటుతూ ముందుకు సాగుతున్న మహిళలందరికీ అభినందనలు కానీ నేటి సమాజంలో కనీస అక్షర జ్ఞానం లేకుండా సరైన సౌకర్యాలు లేకుండా భర్త సంపాదన పై ఆధారపడి ఎన్నో ఇబ్బందులతో జీవితాన్ని గడుపుతున్న మహిళలకు నేను నేర్చుకున్న చదువు వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే నా ధ్యేయం అన్నారు. ఈ లక్ష్యసాధనలో నా క ృషిని అందించడానికి సర్వదా నేను సంసిద్ధురాలై ఉంటానని నా క ృషిని గుర్తించి నాకు ఈ అవార్డును అందించిన కె. ఎస్.లక్ష్మణరావుకి నాగయ్య కి ఈ సభాముఖంగా క ృతజ్ఞతలు తెలుపుతూ 151 మంది మహిళలకు ఈ అవార్డును అందించిన వారి ఔదార్యానికి అభినందనలు తెలియజేసారు.



# సేంద్రీయ వ్యవసాయమే శ్రేష్ఠం

## రైతు నేస్తం సేంద్రియ ఎరువులు

**ఆళ్లగడ్డ జనవరి, 22 పల్లె వెలుగు** సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు ఎంతో ఆరోగ్యకరమని షణ్ముఖ ఆగ్రోటెక్ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ నవీన్ కుమార్ రీజినల్ మేనేజర్ బొడ్డపర్తి రవికుమార్ లు అన్నారు. బుధవారం గుంటూరు జిల్లా కొల్లిపర మండలం మున్నంగి గ్రామంలో షణ్ముఖ ఆగ్రోటెక్ సంస్థ ఆధ్వర్యంలో రైతు సోదరులకు సేంద్రియ ఎరువులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినాయక ట్రేడర్స్ వల్లభాపురం డీలర్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ నవీన్ కుమార్ మాట్లాడుతూషణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ వారు గత 14 సంవత్సరాలుగా రైతులకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ అధిక దిగుబడులు సాదించేలా క ృషి చేస్తుందన్నారు. ఉత్పత్తులైన %వూవీ +ూశ్రీఱ ఱ% ,ఎస్టర్ ,కంట్రోల్ ప్లస్ ,కావచం ,మరియు సూష్మ పోషకాలైన తారా జింక్,శక్తి బోరాన్, భాగ్య ,భాగ్యమ్యాక్స్, సేంద్రీయ ఎరువులైన జీవనమిత్ర, కీర్తి అంతగాకుండా జీవ సస్యరక్షకాలైన జీత్ మరియు ఏకలవ్య వాడి అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు తెలియచేసారు. గ్రామంలో షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ వారు పరియటించి రైతులకు వరి పంట పై వచ్చే చీడపీడల గురించివివరించడం జరిగింది. అదే విధంగా కంపెనీ ఉత్పత్తులను గురించిరైతులకు తెలియజేసారు. అనేక రకాల సేంద్రియ పద్ధతులలో పండించిన ఆకుకూరలు కూరగాయలు, చిరుధాన్యాలు, పండ్లు మిరప, పత్తి మొక్కజొన్న తదితర పంటలలో సేంద్రియ ఎరువులతో పండించి ఆరోగ్యవంతమైన ఆనందాన్ని పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆడపిల్లలు చదువుకొని సుశిక్షితులు అవ్వాలి



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉండేలా ప్రోత్సహించాలి: ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు

**భీమవరం: చీఫ్ బ్యూరో జనవరి 22, పల్లె వెలుగు** ఆడపిల్లలు ప్రశాంతమైన సురక్షిత వాతావరణంలో పెరిగేందుకు రక్షణగా నిలుస్తూ, వారి విద్యకు, అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం వహించేలా ప్రతి ఒక్కరు తోడ్పాటునివ్వాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు.

**కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు** "బేటి బచావో బేటి పడావో లి(ఆడపిల్లలను రక్షించండి - ఆడపిల్లలకు చదువు చెప్పండి) కార్యక్రమాన్ని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జువ్వలపాలెం రోడ్డులోని (బాంబే స్వీట్స్ షాప్ వద్ద) మహాత్మ గాంధీ విగ్రహం నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు కార్యక్రమంపై అవగాహనపై బైక్ ర్యాలీని ఏర్పాటు చేయడం జరిగింది. తొలుత మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బైక్ ర్యాలీని స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు జెండా ఊపి ప్రారంభించగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా బైక్ ను డ్రైవ్ చేస్తూ ర్యాలీలో పాల్గొనడం విశేషంగా ఆకట్టుకుంది. సుమారు 200 బైక్ లతో ప్రత్యేకంగా మహిళలు, విద్యార్థినులు బైక్ ర్యాలీలో పాల్గొని జిల్లా కలెక్టర్ ను అనుసరించడం జరిగింది. ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రారంభమైన బైక్ ర్యాలీ జువ్వలపాలెం రోడ్ లోని అల్లూరి సీతారామరాజు స్మృతి వనంకు చేరుకోవడంతో ముగిసింది. అల్లూరి సీతారామరాజు విగ్రహం ముందు ఏర్పాటుచేసిన సైన్ బోర్డుపై మహిళలకు రక్షణ, విద్యకు మద్దతును ప్రకటిస్తూ ప్రతి ఒక్కరు సంతకాలు చేయడం జరిగింది. "బేటి బచావో బేటి పడావో" అవగాహన ర్యాలీ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆడపిల్లలకు సమాజంలో అన్ని రంగాలలో ప్రాతినిధ్యం కల్పిస్తూ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారు చదువుకుని సుశిక్షితులు అవ్వాలని ఆమె కోరారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయించి ఆడపిల్లలను మొగ్గలోనే తుంచేసేలా భ్రూణ హత్యలకు పాల్పడడం హేయమైన చర్యగా అభివరి?ంచారు. ఒక తల్లిగా, అక్కగా, చెల్లిగా, కోడలిగా ఇన్ని పాత్రలు పోషిస్తున్న మహిళ మీ తల్లిదండ్రులు, మీ అత్తమామలు ఇలానే ఆలోచన చేస్తే ఈరోజు మీరు ఈ లోకంలో ఎలా ఉండగలిగే వారో ప్రతి ఒక్కరూ ప్రశ్నించుకోవాలన్నారు. ఆడపిల్లలు సురక్షితమైన వాతావరణంలో ప్రశాంతంగా జీవించడానికి ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని అన్నారు. ప్రతి సంవత్సరం 2 శాతం ఆడపిల్లల లింగ నిష్పత్తిని మెరుగు పరచడం, లింగ సమానత్వం మరియు మహిళా సాధికారతను కల్పించడం, 95 శాతం కంటే ఎక్కువ ఆసుపత్రి ప్రసవాలు జరిగే విధముగా చర్యలు తీసుకోవడం, సంవత్సరంలోని మొదటి త్రైమాసంలో గరవేతుల నమోదు 1 శాతం చొప్పున పెరిగేలా చర్యలు తీసుకోవడం, ఒక సంవత్సరానికి 1 శాతం చొప్పున ఆడ పిల్లల, మహిళల విద్యా మరియు నైపుణ్యం పెంచడం, ప్రాధమిక మరియు ఉన్నత పాఠశాల స్థాయిలో బడి మానేసిన ఆడపిల్లలను గుర్తించండం, ఎళీళీతుస్రావం సమయంలో పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం, ఆడపిల్లల విద్య మరియు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంగా లి"బేటి బచావో బేటి పడావో" కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం 10 సంవత్సరాల క్రితం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. బేటి బచావో బేటి పడావో" కార్యక్రమంలో భాగంగా జిల్లాలో జనవరి 22 నుండి మార్చి 8 వరకు వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్య లై మహిళలు సురక్షితమైన జీవితాన్ని గడపడానికి, ఉన్నత విద్యావంతులు కావడానికి తోడ్పాటు ఇవ్వాలని ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. భీమవరం నియోజకవర్గ శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉండేలా ప్రోత్సహించాలని అన్నారు. భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి 10 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందరరేలో భీమవరం పట్టణ%శీ% జె పి రోడ్డు గాంధీ విగ్రహం బాంబే స్వీట్ సెంటర్ నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు



ఆడపిల్లలను చదివిద్దాం, ఆడపిల్లలను రక్షిద్దాం అనే నినాదంతో బైక్ ర్యాలీ ప్రారంభించడం జరిగిందన్నారు. ఆడపిల్లలు లక్ష్మీదేవితో సమానం అని వారిని గౌరవించిన చోట సుభిక్షంగా ఉంటుందని అన్నారు. ఇద్దరు ఆడపిల్లలు పుట్టగానే మూడో ఆడపిల్ల పుడుతుందనేసరికి అబార్షన్లు చేయించడం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. ఆడపిల్లలకు విద్యలో సమాన అవకాశాలు కల్పించాలన్నారు. తద్వారా రాష్ట్రంలోనూ, దేశంలోనూ అన్ని అవకాశాల్లో సగభాగం వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆడపిల్లలు అన్ని రంగాలలోనూ ముందుకు నడిచేలా భీమవరం నియోజకవర్గం నుండి పూర్తి సహకారాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆధ్వర్యంలో అందిస్తామని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనే యులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అధికారి సుజాత రాణి, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, వైద్యశాఖ డిపిఎంఓ ధనలక్ష్మి, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై. దోసి రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్లు కె. నాగేశ్వరరావు, సంఘ సేవకులు కంతేటి వెంకటరాజు, స్థానిక నాయకులు ఇందుకూరి రామలింగరాజు, చిన్న మల్ల చంద్రశేఖర్, సి డి పి ఓ లు, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, కళాశాల విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# వరి నాట్లు వేసిన 9వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు..

## పుస్తకంలో చదవడం కన్నా క్షేత్రస్థాయికి వచ్చి తెలుసుకోవడం చాలా బాగుంది.. విద్యార్థులు



**రుద్రవరం ప్రతినిధి జనవరి 22 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా రుద్రవరం మండలంలోని గల ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు అధ్యక్షతన, అగ్రికల్చర్ ట్రైనర్ జ్యోతి ప్రియ ఆధ్వర్యంలో, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ , వైస్ ప్రిన్సిపాల్, పి. డి శ్రీనివాసులు, ఉపాధ్యాయ బృందం, సునీత మరియు, విద్యార్థినీ విద్యార్థులు పొలంలో దిగి వరి నాట్లు వేశారు. వివరాల్లోకి వెళితే ఆదర్శ పాఠశాలలో 9 వ తరగతి విద్యార్థులకు బుధవారం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ మేరకు మండలంలోని తువ్వపల్లి గ్రామంలో విద్యార్థులు క్షేత్రస్థాయిలో పంటల నిర్వహణ గురించి పరిశీలన చేశారు. మొదట వరి పొలంలో నాట్లు వేసే విధానం, వరిసాగులో ఉపయోగించే పద్ధతులు, ఎరువుల వినియోగం వంటి వాటి గురించి విద్యార్థులు ఆసక్తిగా రైతులను అడిగి తెలుసుకున్నారు. నాట్ల వేసే విధానం, ఏ పొలంలో ఎలాంటి పంటలు పండుతాయి అనే అవగాహన చేసుకోవడం, అలాగే వరితో పాటు రైతులు సాగు చేసే ఇతర రకాల పంటల గురించి పుస్తకంలో చదవడం కన్నా క్షేత్రస్థాయికి వచ్చి తెలుసుకోవడం చాలా బాగుందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి క్షేత్రస్థాయిలో పంటల సాగు గురించి తెలుసుకోవడం ద్వారా మంచి అవగాహన వస్తుందని, అలాగే రైతుల శ్రమ ఏమిటో అర్థం అవుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.









# పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి




**కొత్తపల్లి: జనవరి 22 పల్లె వెలుగు** మండలంలోని గువ్వలకుంట్ల గ్రామం యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కె . మహేష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడంజరిగింది. మండల వ్యవసాయధికారి మాట్లాడుతూ...మినుములో వచ్చే తెగులు గురించి వాటి యొక్క యాజమాన్య పద్ధతులను వివరించడం జరిగింది. పొలంలో అక్కడక్కడా 20-25 ఎకరమునకు జిగురు పూసిన పసుపు రంగు రేకులు / అట్టలు పళ్లాలను తెల్లదోమ / ఉంచినట్లయితే ఉనికిని మరియు ఉద ృతిని అంచనా వేసుకోవచ్చు. సి పంట నమోదు చేసుకున్న రైతులు అందరూ సంబంధిత రైతు సేవా కేంద్రం నందు ప్రభుత్వ మద్దతు ధర రూ.7550/- కి కందుల కొనుగోలు కొరకు ముందస్తుగా నమోదు చేయించుకోవాలి. పిఏసిఎస్ సొసైటీ బ్యాంక్ నందు ఖాతా కలిగిన రైతులు అందరూ ఆయా గ్రామాలలోని రైతు సేవ కేంద్రం మరియు సచివాలయాల నందు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలి.కార్యక్రమంలో సెరికల్చర్ ఏ ఎస్ ఓ లింగమూర్తి ,విఎఎ జాహీద్ మరియు గ్రామరైతులు పాల్గొన్నారు

# రాష్ట్ర డీజీపీ ద్వారక తిరుమల రావు ని మర్యాద పూర్వకంగా కలిసిన పాణ్య ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**కర్నూలు పల్లె వెలుగు .** కర్నూలు జిల్లాకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ ద్వారక తిరుమల రావు ని మర్యాద పూర్వకంగా పాణ్య%శీ% ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కలిశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి సమస్యలను డిజిపి ద ృష్టికి తీసుకుని వెళ్లారు వాటిని వెంటనే పరిష్కరించినందుకు క ృషి చేయాలని ఆమెకు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ సమస్యలను అన్నిటినీ సీఎం ద ృష్టికి తీసుకుని వెళ్లి వాటిని వెంటనే పరిష్కరించేందుకు క ృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఐజి, జిల్లా ఎస్పీ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..



# మోడల్ కిచెన్స్ ఏర్పాటు ప్రాంతాల పరిశీలన

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

## ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మోడల్ కిచెన్లు (ఆధునిక వంటశాలలు)

**కడప చీఫ్ బ్యూరో జనవరి 22: పల్లె వెలుగు** ఆకాంక్షిత జిల్లా అభివ ృద్ధిలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద జమ్మలమడుగు మండలంలోనీ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు కానున్న ఆటోమేషన్ ఆఫ్ కిచెన్స్ (మోడల్ కిచెన్) ప్రాంతాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చిరుకూరి పరిశీలించారు. బుధవారం జమ్మలమడుగు మండలంలోని దేవగుడి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో నిర్మించిన వంటశాల గదులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఈ వంట గది ప్లాన్, ఎగ్జిక్యూటివ్ ఏజన్సీ తనని కలవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటున్నారు వసతులు ఏ విధంగా ఉన్నాయని స్కూల్ హెడ్మాస్టర్ ని అడిగి తెలుసుకున్నారు.అక్కడ వున్న స్కూల్ విద్యార్థినీలతో మాట్లాడి జిల్లా కలెక్టర్ బాగా చదవాలని సూచించారు. అనంతరం జమ్మలమడుగు మండలంలోని మొరగుడి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో వంటశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వంట మాస్టర్ తో ఆయన మాట్లాడుతూ.. వంట చేయడం ఎప్పుడు ప్రారంభిస్తారు ఎన్ని గంటలకు అయిపోతుంది పిల్లలకు ఎన్ని గంటలకు వడ్డిస్తారని ఆరా తీశారు. కూరగాయలకు ఎంత ఖర్చు అవుతుంది, ఎన్ని సిలిండర్లు నెలకు అవుతున్నాయి పిల్లలకు భోజనాల ప్లేట్స్ రాగిజావాకు వాడే గ్లాసులను పరిశీలించారు. కట్టెల పొయ్యి వల్ల విద్యార్థులను ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. అనంతరం ఉపాధ్యాయుల స్టాఫ్ రూమ్ పరిశీలించారు. మొరగుడిలో పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు కానున్న మోడల్ కిచెన్ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం జమ్మలమడుగు మండలంలోని పతేంగే రామన్న రావు పిఆర్ హైస్కూల్ మరియు ఇంటర్ కాలేజ్ వంటశాలను పరిశీలించారు. గతంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు ప్రస్తుతం ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారని ఆరా తీశారు. విద్యార్థుల సంఖ్యను పెంచాలని అధ్యాపకులకు సూచించారు. అనంతరం జలవనుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం శాఖ జిఎన్ఎస్ఎస్ విభాగం ప్రాంతంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటుకు గల సానుకూలతలను పరిశీలించారు. అనంతరం జమ్మలమడుగు శివారులోని గవర్నమెంట్ పాలిటెక్నికల్ కళాశాల ను పరిశీలించారు. ఈ కళాశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్లేస్మెంట్స్ ఏ విధంగా వస్తున్నాయి వంటి అంశాలపై అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో ఉన్న ఎలక్ట్రిక్ మిషన్ ల్యాబ్, స్కిల్ హబ్ లను పరిశీలించారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా మూడు నెలలు ఆరు నెలల కోర్సులు,వర్క్ షాప్ లో నిర్వహించి ఉపాధి కల్పించాలన్నారు. అలాగే విద్యార్థులకు ట్రైనింగ్ ఇచ్చి సోలార్ ప్యానల్ ఇన్స్టాలేషన్, జనరల్ టెక్నీషియన్లు గా ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ,డ్వామా పిడి విజయ్ కుమార్,జమ్మలమడుగు తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యానవనాల నిర్వహణ మరింత మెరుగుపడాలి



**కర్నూలు పల్లె వెలుగు** నగరంలో ఉద్యానవనాల నిర్వహణ మరింత మెరుగుపరచాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నేతాజీ నగర్‌లోని ఉద్యానవనాన్ని, రాంబోట్ల దేవాలయం వద్ద బండు రహదారిని, అలాగే వీకర్ సెక్షన్ కాలనీలోని నూతనంగా నిర్మించిన మురుగు కాలువను పరిశీలించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణం కోసం ఆయా కాలనీ వాసులు ఉద్యానవనాలకు వస్తుంటారని, అధికారులు నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు. పిచ్చిమొక్కల తొలగింపు, చిన్నపాటి మరమ్మత్తులు, నిర్మాణాలు, పచ్చదనం పెంపునకు సంబంధించిన పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా రాజ్ విహార్, వినాయక ఘాట్, ఐదు రహదారుల కూడలి ప్రాంతాల్లో కమిషనర్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో డిఈఈలు క్రిష?లత, గిరిరాజు, ఏఈ భాను ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలి.

## పీడీయస్ యూ

కర్నూలు పల్లె వెలుగు .రాష్ట్రంలో కూటమీ ప్రభుత్వం అధికారం రాకముందు ఎన్నికలో ఇచ్చినా హామీలను తుంగలోకి తొక్కుతుందిని ఆ హామీల అమలకై ఉద్యమించాలని పీడియస్ యూ జాతీయ నాయకులు ఆజాద్ పిలుపునిచ్చారు అనంతరం కర్నూలు నగరంలో పీడియస్ యూ జిల్లా సమావేశం జరిగింది. ఈ సందఠరేగా మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికీ విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలేదు, పెండింగ్ లో ఉన్న 3,580 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయకుండా కేవలం ప్రకటనలకు మాత్రం పరిమితం అవుతుంది అన్నారు.తల్లికి వందనం పథకాన్ని ఒక్కొక విద్యార్థికి 18 వేలు ఇస్తాము చెప్పి ఇప్పుడు గాలికి వదిలేశారు అన్నారు తక్షణమే తల్లికి వందనం అమలు చేయాలినీ అన్నారు అలాగే పేద విద్యార్థులకు ఉన్నత పీజీ విద్యను దూరం చేసే జీ.వో. నెంబర్ 77ను రద్దు చేస్తాం చెప్పి విద్యా శాఖ మంత్రి లోకేష్ హామీ ఇచ్చి ఇప్పుడు కూడా రద్దు చేయలేదు అన్నారు.

.జీ.వో నెంబర్ 117 రద్దుచేసి మూత పడిన 4,500 పాఠశాలలు పున:ప్రారంభించాలి.ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జీవో నెంబర్ : 107 %ఽ% 108 ను రద్దు చెయ్యాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి అలాగే సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ మెస్ ఛార్జీలు విడుదల




చేయాలి హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పిడీయస్ యూ రాష్ట్ర నాయకులు రాజేష్ ,జిల్లా నాయకులు నరేంద్ర గౌడ్ ,చిన్న,స్వామి, ఆకాశ్, అజయ్, జివరత్నం,మంజునాథ్, టియుసీఐ నాయకులు తిరుపల్,రైతు కూలీ సంఘం నాయకులు అర్లప్ప,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టి నిర్వహిస్తున్న రీ సర్వే నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు



భీమవరం( ఇరగవరం) చీఫ్ బ్యూరో జనవరి 22.పల్లె వెలుగు, ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టి నిర్వహిస్తున్న రీ సర్వే నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు బుధవారం ఇరగవరం మండలము పోడలాడ గ్రామం లో జరుగుతున్న రీ సర్వే ను క్షేత్రస్థాయిలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందఠరేగా రైతులతో ఆయన మాట్లాడాడి అధికారులు ముందుగా మీకు నోటీసులు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.పలు సూచనలు తెలిపారు. సంబంధిత అధికారులు సంబంధిత భూమి యజమానులకు ముందుగా నోటీసులు అందజేసి వారి సమక్షంలో వారి సలహా ప్రకారమే రీ సర్వే చేయాలని ఆదేశించారు. భూమి విషయంలో దీరకాలిక ఉన్న భూ సమస్యలను జిల్లా అధికారులు ద ృష్టికి తీసుకువచ్చి సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రీ సర్వేను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

క్షేత్రస్థాయిలోకి వెళ్లి పంట బోధిని పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ పి రాహుల్ కుమార్ రెడ్డి ఇరగవరం మండలంలోని యర్రాయి చెరువు గ్రామం నందు సర్వే నెంబరు 142 పంట బోధి 350 రైతుల సంబంధించిన వ్యవసాయ భూములకు నీరు అందక దీరకాలిక సమస్యగా ఉన్నదని పి జి ఆర్ ఎస్ లో రైతులు జిల్లా జాయింట్ కలెక్టర్ ద ృష్టికి రైతులు తీసుకురాగా తీసుకురాగా సమస్యను పరిష్కరించాలని మండల స్థాయి అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. రైతులు స్థానికంగా నివాసం ఉంటున్న వారితో చర్చించి పరిష్కరించాలని పంట బోదే పరిష్కారానికి చర్యలు చేపట్టి జెసిబి ద్వారా పంట బోధను తవ్వి దీరకాలికంగా ఉన్న సమస్యను పరిష్కరించటంతో జిల్లా జాయింట్ కలెక్టర్ తీరు రాహుల్ కుమార్ రెడ్డికి రైతులు క ృతజ్ఞతలు తెలిపారు. ఇరగవరం గ్రామంలో సర్వే నెంబరు 406 గ్రామ కంట భూమి లో 70 సెంట్లు వక్ప బోర్డు వారికి ఉన్నదని భూమిని నిషేధిత జాబితా నందు వక్ప బోర్డు ఆదేశాలు మేరకు గ్రామకంఠం భూమి క్రైమ్ విక్రయాలు నిలుపుదల చేయాలని రెవిన్యూ సదస్సులో కోరగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వక్ఫ్ బోర్డ్ భూమిని సబ్ డివిజన్ చేసి నివేదికను అందజేయాలని తహసిల్దార్ ను ఆదేశించారు. దీరకాలికంగా ఉన్న వక్ఫ్ బోర్డ్ సమస్యను



అధికారులతో చర్చించి పరిష్కారం చేసినందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ పి రాహుల్ కుమార్ రెడ్డికి గ్రామస్తులు క ృతజ్ఞతలు తెలిపారు. ఖరీఫ్ సాగులో రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా సకాలంలో గోనే సంచులు అందించి ఆర్ ఎస్ కె లద్వారా ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించడం మరియు రైతులు యొక్క ఖాతాల్లో 48 గంటల లోపు డబ్బులు పడేటట్లు చేసి రైతులకు అన్ని విధాలుగా ఆదు కోవటం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డికి అభినందనలు క ృతజ్ఞతలు తెలిపారు. రానున్న రబి సీజన్లో కూడా రైతులుకు అన్ని విధాల సహకరించాలని కోరారు. ఆయన వెంట ఆర్డీవో ఖతీబ్ కౌశల్ భానో, తాసిల్దార్ ఎం సుందరరాజు, మండల సర్వే అధికారులు, వీఆర్వోలు, వీఆర్ఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు రాజీలేని పోరాటం

### నూతన డిఎస్పి ప్రమోద్

ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 22 .పల్లె వెలుగు ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ నూతన డిఎస్పీగా కొలికపూడి ప్రమోద్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందఠరేగా ఆయనకు సబ్ డివిజన్లోని పోలీస్ అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పాడేరులో డీఎస్పీగా పనిచేస్తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ కు రావడం జరిగిందన్నారు. గతంలో అనంతపురం పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో శిక్షణ పొందడం జరిగిందని తెలిపారు. ఇక్కడ తనకు రెండవ పోస్టింగ్ అని తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల సంరక్షణలో రాజీ లేకుండా పనిచేస్తానని, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక ద ృష్టి సారిస్తామన్నారు.

అలాగే మహిళలు బాలికల భద్రత, సైబర్ నేరాలపై ప్రత్యేక ద ృష్టి పెడతామన్నారు. స్థానిక సమస్యలపై అవగాహన పెంచుకొని సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ.. ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలను అందిస్తామని డీఎస్పీ ప్రమోద్ పేర్కొన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో గతంలో కన్నా మెరుగుగా పనిచేస్తామని ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తమ ద ృష్టికి తీసుకొని రావాలని డీఎస్పీ ప్రమోద్ తెలిపారు.




సైబర్ క్రైమ్ విషయానికొస్తే ఇటీవల కాలంలో సైబర్ మోసాలు బాగా పెరిగిపోయాయని బాధితులు నిరక్షరాస్యులు కాదని ఆయన అన్నారు. ప్రజలు మొబైల్ ఫోన్స్ కు వచ్చే లింకులను ఈ పరిస్థితులలో ఓపెన్ చేయరాదని సూచించారు. ప్రజలు ఏదైనా డబ్బులు పోగొట్టుకుంటే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని అప్పుడు పోలీసు అధికారులు నేరగాళ్ల బ్యాంకు ఖాతాలను ఫ్రిజ్ చేయడం జరుగుతుందన్నారు. నేరగాళ్లు కొల్లగొట్టిన డబ్బును డ్రా చేసుకోవడం, వేరే ఖాతాల లోకి మళ్లించుకొనే లోపే చర్యలు తీసుకుంటే బాధితుల డబ్బు సేఫ్టీగా తిరిగి అందే అవకాశం ఉందని డీఎస్పీ ప్రమోద్ వివరించారు.

## మద్యానికి బానిసైన వ్యాయామ ఉపాధ్యాయుడునీ సస్పెండ్ చేయాలి : బిఎస్ఎఫ్ డిమాండ్




పల్లె వెలుగు జనవరి 22 డోన్ మండలం కొచెర్వు గ్రామ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ నందు వ్యాయామ ఉపాధ్యాయుడినీ విదుల నుండి తొలగించాలి బుధవారం డోన్ డిప్యూటీ విద్యాధికారిగారి కార్యాలయం లో వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందఠరేగా బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తకోట విజయభాస్కర్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ హైస్కూల్ కొచ్చేరువు వ్యాయామ ఉపాధ్యాయుడు ఇతను విద్యార్థులకు ఏమాత్రం ఆటలు ఆడించకుండా పాఠశాలకు ప్రతిరోజు రాకుండా వచ్చిన రోజు మద్యం తాగి వస్తున్నాడు వీరిపైన గతంలో తల్లిదండ్రులు అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించలేదు అతను అదే విధంగా విద్యార్థినీ విద్యార్థుల నుండి మద్యం త్రాగడం కోసం విద్యార్థులతో 5,10 ఇష్టం వచ్చినట్టు ఎలా ఎంత పడితే అంత చిల్లర విద్యార్థుల నుండి డబ్బులను వసూలు చేసుకుని మద్యం తాగి రావడం వలన విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ఉపాధ్యాయుడు ప్రధానోపాధ్యాయులు కానీ మిగతా ఉపాధ్యాయులను గాని ఏమాత్రం లెక్కచేయకుండా అతని తీరు మార్చుకోకుండా చాలా ఇబ్బందులకు గురి చేస్తూ వస్తున్నారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు వారి చదువుతో పాటు వారి ఆరోగ్యానికి విద్యార్థుల భవిష్యత్తు కొరకు వివిధ ఉద్యోగాల పోటీపడే విధంగా దేహదారుడిగా ఆటల పోటీలు ప్రతి విద్యార్థికి చాలా అవసరం అయితే ఈ పాఠశాల యందు వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లలకు ఆటలాడించే శక్తి సామర్థ్యం లేదు తాగుడుకే ప్రధాన్యత ఇస్తున్న. ఈ వ్యాయామ ఉపాధ్యాయుని పై తక్షణమే విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని విద్యార్థులను ద ృష్టిలో ఉంచుకొని వ్యాయామ ఉపాధ్యాయుని సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో జిల్లా సర్వోన్నత అధికారి ద ృష్టికి తీసుకెళ్తామని ఈ సందఠరేగా వారు అన్నారు. ఈ కార్యక్రమాం లో విద్యార్థి సంఘాల నాయకులు గుడ్ల సురేష్ రాజు పాల్గొన్నారు.

## హిందువులంతా దేవాలయ రక్షణ గురించి పాటుపడాలి



సిరివెళ్ల పల్లె వెలుగు హిందువులంతా దేవాలయ రక్షణ గురించి పాటుపడాలి.విశ్వహిందూ పరిషత్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు వైవి రామయ్య

నంద్యాల జిల్లా సిరివెళ్ల మండలం పరిధిలోగల గుండంపాడు గ్రామంలో వీరభద్ర స్వామి గుడి స్థలం ఆక్రమణకు గురైతే విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు వైవి రామయ్య గారి ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్, సమరత సేవ ఫౌండేషన్, ఆర్ఎస్ఎస్, బజరంగదల్ కార్యకర్తలు పాల్గొని గుండంపాడు గ్రామ ప్రజలతో చర్చించి సమస్యను సామరస్యంగా పరిశీలించి పరిష్కరించడం జరిగింది. ఈ సందఠరేగా వై.వి రామయ్య మాట్లాడుతూ హిందూ దేవాలయాలను దేవాలయ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి హిందువుధేనని, విజయవాడలో జరిగిన హైందవ శంకరావడం ఉత్తేజంతో హిందూ బంధువులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ సిరివెళ్ల ప్రకండ అధ్యక్షులు సుబ్బారెడ్డి గారు, ప్రకండసహకార దర్శి నాగమల్లేశ్వర్ రెడ్డి,నంద్యాల జిల్లా బజరంగదళ్ సంయోజకు కమతం రాజశేఖర్ రెడ్డి, ఇందూరి వెంకటక ృష? రెడ్డి, పంజువుల నాగమణి గారు, విశ్వహిందూ పరిషత్ మండల కన్వీనర్ పెద్దయ్యగారి రామక ృషా?రెడ్డి, , సిరివెళ్ల ప్రకండ బజరంగదళ్ బావికాడి చంద్ర, ఉపాధ్యక్షులు పార్వతీశం, బిజెపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ రాము గారు, సమరత సేవా ఫౌండేషన్ మండల సహా కన్వీనర్ మంగలి బాల వెంకటరమణ, దామోదర్ , నిరంజన్ ఎర్రగుంట్ల నాగేశ్వర్ రెడ్డి తదితర హిందూ సోదరులు పాల్గొన్నారు.

## లేగదూడల ఆరోగ్యంపట్ల జాగ్రత్తగా ఉండాలి.



కొత్తపల్లి. జనవరి 22 పల్లె వెలుగు లేగదూడల ఆరోగ్యం పట్ల పశువుల యాజమానులు జాగ్రత్తగా ఉండాలని జిల్లా పశుగణాభివ ృద్ధి సంస్థ కార్యనిర్వహణాధికారి రాజశేఖర్, కర్నూలు బహుళార్ధ పశువైద్యశాల ఉపసంచాలకుడు హెమంత్లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలో పశువైద్యాధికారి భువనేశ్వరి ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మేలుజాతి లేగదూడలను ఏవిధంగా తయారు చేయాలన్న విషయాలను పాడిరైతులకు వివరించాన్నారు. లేగదూడలలో వచ్చే నట్టల నివారణ, ఆరోగ్యవంతంగా లేగదూడలను ఉంచేందుకు వేయాల్సిన టీకాలు, వ్యాక్సిన్లు, వాటి వాడకం, దూడలకు ఇవ్వాల్సిన ఆహారపు అలవాట్లను సూచించామన్నారు. అనంతరం లేగదూడలను ప్రదర్శన చూపించారు. అదేవిధంగా పాడిరైతులకు వారి లేగదూడలకు అవసరమైన మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివ ృద్ధిసంస్థ సహయ సంచాకులు మల్లన్న. ఆత్మకూరు సహాయ సంచాలకులు ఆరుణ, వెంకటాపురం పశువైద్యాధికారి రవి. లైవ్క్ అసిస్టెంట్ రామాంజనేయులు, పశుసంవర్ధక సహాయకులు శార, సిబ్బంది చాంద్ భాషా.. సరితబాయి, మద్దిలేటి, గోపాల మిత్ర తిరుపాలు



ఉన్నారు.

## రెవెన్యూ సదస్సులలో ప్రజలు అందించిన అర్జీలను త్వరగా పరిష్కరించండి -ఆర్డివో.



బేతంచెర్ల జనవరి 22 పల్లె వెలుగు బేతంచర్ల మండల ప్రజలు వివిధ సమస్యల రూపాలతో కూడిన వినతిపత్రంల పరిశీలన కొరకు డోన్ ఆర్డివో నరసింహులు బుధవారంనాడు, బేతంచెర్ల మండల తహసీల్దార్ కార్యాలయం నందు జరిగే సమావేశానికి బుధవారం నాడు హాజరయ్యారు..బేతంచెర్ల మండల తహసీల్దార్ ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో మండలంలోని వీఆర్వో లకు మరియు విలేజ్ సర్వేయర్లకు సమావేశం నిర్వహించడమైనది.ఈ సందఠరేగా డోన్ ఆర్డీవో నరసింహులు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో ప్రజల నుండి వచ్చిన అర్జిలు,రీసర్వేలో వచ్చిన అర్జీలు,ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని ఆయన రెవిన్యూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మారుతి, వీఆర్వో విజయలక్ష్మి, మరియు ఆయా గ్రామాల వీఆర్వోలు విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

పల్లె వెలుగు

గురువారం 23-01-2025

# కంది పంట కోత ప్రయోగం.



**బేతంచెర్ల జనవరి 22 పల్లె వెలుగు** స్థానిక మండలంలోని అంబాపురం గ్రామం నందు బుధవారం నాడు నేషనల్ శాంపుల్ సర్వే అధికారి వై సాంబ శివుడు, సర్వే సూపర్ వైజర్ ఆధ్వర్యంలో కంది పంట కోత ప్రయోగం ను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగారైతుల సమక్షంలో,కొంత 10%శ%10 విస్తీర?ం గల కంది పంటను కోత కోయడం జరిగింది. తర్వాత ఒక ఎకరం పంది పంట పొలాన్ని యూనిట్ గా తీసుకొని వచ్చిన కంది గింజలను తూకం వేయగా 2.920 కేజీల తూకం వచ్చింది. ఈ ప్రయోగం ద్వారా ఈ ప్రాంతంలో సాగు చేసే సాగుచేసిన పొలాల్లో వచ్చే సరాసరి దిగుబడి లెక్క కడుతామని నేషనల్ సూపర్ వైజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండలం సహాయ గణాంకఅధికారి టి. దేవదాసు, విహెచ్ఎ సుధాకర్ ఇన్సూరెన్స్ ఆఫీసర్ కళ్యాణ్, విఆర్ఎ పుల్లన్న, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# మెడికల్ హెల్త్ అసిస్టెంట్ మేల్ సమస్యలను పరిష్కరించండి

## ఏపీ తెలుగు నాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు



**కర్నూలు పల్లె వెలుగు బ్యూరో......** మెడికల్ హెల్త్ అసిస్టెంట్ మేల్ సమస్యలను పరిష్కరించాలని డి ఎం హెచ్ ఓ ఆఫీస్ ఏవో అరుణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ మెడికల్ హెల్త్ అసిస్టెంట్ మేల్ సమస్యలను పరిష్కరించాలని వాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలను నేషనల్ విక్టరీ బాన్ దిస్ ఇస్ కంట్రోల్ ప్రోగ్రామ్ కు రిప్లై మెంట్ తప్పకుండా ఉమ్మడి జిల్లాల ప్రకారం మాత్రమే జరగాలని ఆయన తెలియజేశారు. ఏవో అరుణ స్పందిస్తూ తప్పకుండా కాసాడేంట్ అథారిటీ ఉమ్మడి జిల్లాలో కాబట్టి తప్పకుండా ఉమ్మడి జిల్లాల ప్రకారం రిప్లయ్ మెంట్ జరుపుతామని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాధవరాజు ఉపాధ్యక్షులు మధుసూదన్ నాయకులు బీసీ రాముడు పాల్గొన్నారు.

# వడ్డెమాన్ గ్రామంలో పోలీసుల పల్లె నిద్ర కార్యక్రమం.



**నందికొట్కూరు జనవరి 22 పల్లె వెలుగు** నందికొట్కూరు రూరల్ సర్కిల్ బ్రాహ్మణ కొట్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్డేమాన్ గ్రామంలో డిఎస్పి రామాంజీ నాయక్, సీఐ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు బుధవారం ఎస్సై తిరుపాల్ తమ సిబ్బందితో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. పల్లెనిద్రలో భాగంగా ఎస్సై ప్రజలతో సమావేశమై గ్రామ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ మోసాలపై ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలోనే ప్రజలు సోదర భావంతో మెలిగి కలిసిమెలిసి జీవించాలని, గ్రామంలో ప్రశాంతతమైన వాతావరణం నెలకొల్పే బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉందని, ఏదైనా సమస్య ఉత్పన్నమైతే తమ ద ృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మొకొట్కూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రీ సర్వే తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## తహసిల్దార్ శ్రీనివాసులు...



**వెలుగోడు జనవరి 22 పల్లె వెలుగు** వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రి సర్వేతో గ్రామాలలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తహసిల్దార్ శ్రీనివాసులు అన్నారు ప్రతి రైతు తమ భూముల వద్ద ఉండి సర్వే చేయించుకోవాలన్నారు. సాంకేతికతో చేపట్టే సర్వేలో ఏమాత్రం తేడా ఉండదు అన్నారు. పొలిమేరలో భూమి పూజ చేసిన అనంతరం గ్రామ సర్వే బ ృందం రైతుల సమక్షంలో పొలములను సర్వే కొలతలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రీ సర్వేలో తహసిల్దార్ శ్రీనివాసులు డిటి చంద్రశేఖర్ మండల సర్వేయర్ ఉపేంద్ర గ్రామ సర్పంచ్ సర్దార్ గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులకు అధికారాల పంపిణీ, పని విభజన పై అధ్యయనం

## అధ్యయనం చేసేందుకు గుంటూరు, కర్నూలు, చిత్తూరు జిల్లాల కలెక్టర్ లతో సబ్ కమిటీ ఏర్పాటు సిసిఎల్ఎ జయలక్ష్మి

**కర్నూలు, పల్లె వెలుగు ..**జిల్లాల పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, సబ్ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి, తహశీల్దార్లకు అధికారాల పంపిణీ, పని విభజనను, బాధ్యతలను రివైజ్ చేయాల్సి ఉందని, ఈ అంశాన్ని అధ్యయనం చేసేందుకు గుంటూరు, కర్నూలు, చిత్తూరు జిల్లాల కలెక్టర్ లతో సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని సిసిఎల్ఎ జయలక్ష్మి పేర్కొన్నారు..విజయవాడ నుండి జిల్లా కలెక్టర్లతో సిసిఎల్ఎ ఈ అంశంపై గుంటూరు, కర్నూలు, చిత్తూరు జిల్లాల కలెక్టర్ లతో వీడియో కానారేన్స్ నిర్వహించారు.ఈ సందరరేగా సిసిఎల్ఎ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జేసీ, డీఆర్ఓ, సబ్ కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్ల స్థాయిలో అధికారాల పంపిణీ, పని విభజన, బాధ్యతలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని సబ్ కమిటీ లో ఉన్న గుంటూరు, కర్నూలు, చిత్తూరు జిల్లాల కలెక్టర్ లను ఆదేశించారు.. వీడియో కానారేన్స్ లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఇంచార్జి డిఆర్ఓ బికె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# శ్రీశైలం లో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం. జనవరి 22 . పల్లె వెలుగు** శ్రీశైలం లో సాంస్క ృతిక కార్యక్రమాలు దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా బుధవారం టి. నారాయణ కళాజాత బ ృందం, కర్నూలు వారిచే భక్తి రంజని కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద నుండి ఈ భక్తి రంజని కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణపతి నమో నమః,, రతనాల దేవుడయ్యా, ఎవరికి ఎవరయ్య ఈశ్వరా, హర హర శంభో.. శివశంభో, కాశీవిశ్వనాథాష్టకం, శివాష్టకం, శివస్తోత్రం మొదలైన భక్తి గీతాలను, అష్టకాలు మొదలైనవాటిని టి. నారాయణ, రాంబాబు ఆర్. మనోజ్, వై. సుమతి తదితరులు ఆలాపించనున్నారు.అలాగే ఈ కార్యక్రమానికి తబలా సహకారాన్ని ఆర్. ప్రభాకర్, కీప్యాడ్ సహకారాన్ని ఎం. గోవర్ధన్, ఆర్. మధుకుమార్లు అందించనున్నారు. రెండవ కార్యక్రమములో భాగంగా అక్షదా డ్యాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ, హైదరాబాద్ వారిచే సంప్రదాయ న ృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడినది.ఈ కార్యక్రమములో గజవదన, నమ:శివాయతే, శివపంచాక్షరి, అయిగిరినందిని తదితర గీతాలకు ఆద్య, ఆరాధ్య, యశస్వి ని, రాధిక, షణ్ముఖి, శ్రీక ృతి, లాస్యప్రియ తదితరులు న ృత్య ప్రదర్శన చేయనున్నారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ న ృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి.




# బీజేపీకి మద్దతు ఉపసంహరించుకున్న ఎమ్మెల్యేకు నితీశ్ కుమార్ షాక్

బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కీలక నిర?యం తీసుకున్నారు. మణిపూర్ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. బీరెన్ సింగ్ నేత ృత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి ఇక్కడి నుంచి గెలిచిన జేడీయూ ఎమ్మెల్యే మద్దతును ఉపసంహరించుకున్నారు. దీంతో పార్టీ అధినేత నితీశ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నిర?యం తీసుకున్నట్లుగా అందరూ భావించారు. కానీ అంతలోనే నితీశ్ కుమార్ షాకింగ్ నిర?యం తీసుకున్నారు. ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించిన ఎమ్మెల్యేపై వేటు వేశారు. పార్టీ అధిషా'నం ఆ ఎమ్మెల్యేను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. 2022లో జరిగిన మణిపూర్ అసెంబ్లీ ఎన్నికల్లో 60 స్థానాలకు గాను బీజేపీ 32, జేడీయూ 6 స్థానాల్లో విజయం సాధించింది. జేడీయూకు చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు ఆ తర్వాత బీజేపీలో చేరారు. దీంతో జేడీయూకు ఒక ఎమ్మెల్యే మాత్రమే మిగిలాడు. ఇప్పుడు ఆ ఎమ్మెల్యే మద్దతు ఉపసంహరించుకున్నాడు. ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవడంతో నితీశ్ కుమార్ ఆయనపై బహిష్కరణ వేటు వేస్తూ నిర?యం తీసుకున్నారు.




# 23న ఎరుకల స్వామి ఆరాధన మహోత్సవం

**దొర్నిపాడు జనవరి 22 పల్లె వెలుగు** మండల కేంద్రమైన దొర్నిపాడుగ్రామంలో వెలసిన ఆది అల్లూరు ఎరుకల స్వామి ఆరాధన ఉత్సవ కార్యక్రమాన్ని గురువారం ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజల సహకారంతో నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు ,ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కోట ఆవరణలో ఉన్న అవధూత శ్రీ ఆది అల్లూరి ఎరుకలస్వామి ఆరాధన మహోత్సవం కార్యక్రమాన్ని గురువారం ఉదయం గోపూజ పాతకాలపుజ అభిషేకం అనంతరం భగవద్గీత పారాయణము మహా మంగళహారతి మజా ది కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు సాయంత్రం ప్రదోష పూజ రాత్రి అన్నదాన కార్యక్రమము ప్రియవర్ధిని కూచిపూడి డ్యాన్స్ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు అదే విధంగా చింతామణి నాటక ప్రదర్శన కూడా ఉన్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమాలకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు కావున మండలంలోని ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు

# వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న..

## ఎస్సై ఎస్ లక్ష్మీనారాయణ



**జూపాడుబంగ్లా జనవరి 22 పల్లె వెలుగు** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద బుధవారం ఎస్సై ఎస్. లక్ష్మీనారాయణ వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందరరేగా ఎస్ఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇస్తే వారికి అవగాహన లేక మితిమీరిన వేగముతో వెళ్ళుతూ ప్రమాదాలకు కారణం అవుతున్నారని తెలిపారు. అతి వేగం ఫోను మాట్లాడుతూ వాహనాన్ని నడుపురాదన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే రహదారి నిబంధనలు విధిగా పాటించాలన్నారు. తప్పనిసరిగా లైసెన్స్ ఇన్సూరెన్స్ ఇతర పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ మద్దులేటి స్వామి స్వాతి జన్మ నక్షత్రం - ప్రత్యేక పూజలు ప్రాకారోత్సవం.



**బేతంచెర్ల జానవరి 22 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన ప్రముఖ వైష?వ క్షేత్రంలక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ మద్దులేటీ లక్ష్మి నరసింహ దేవాలయంలో శ్రీ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా శ్రీ మద్దులేటి స్వామి వారికి ప్రత్యేక పూజలు, సహస్ర దీపాలంకరణ సేవ, ప్రకారోత్సవం నిర్వహించడం జరిగిందని ఉపకమిషనర్ దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎం రామాంజనేయులు బుధవారం నాడు తెలిపారు. ఆలయ పురోహితులు, దేవాలయ సిబ్బంది ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలి.

## కమిషనర్ ఎస్ బేబీ.

## నందికొట్కూరు మున్సిపాలిటీ.

**నందికొట్కూరు జనవరి 22 పల్లె వెలుగు** పట్టణ ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు ముందస్తుగా చిన్నపాటి సమస్యల పరిష్కారాల పట్ల తగు జాగ్రత్తలు వహిస్తూ అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ ఎస్ బేబీ సిబ్బంది ని ఆదేశించారు. బుధవారం నందికొట్కూరు మండల పరిధిలోని మల్యాల పంప్ హౌస్ మరియు పైప్లైన్ లీకేజీ మరమ్మత్తుల పనులను మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ ఈ నాసిర్, ఏఈ దినేష్ కుమార్, మనోజ్ కుమార్ రెడ్డి మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# గర్భవతులను వంద శాతం నమోదుచేసి వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలి





## టీనేజ్ ప్రెగ్నెన్సీ లపై విశ్లేషణ చేయాలి
## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు,పల్లె వెలుగు** ......గరవేతులను వంద శాతం నమోదుచేసి వారి ఆరోగ్య పరిస్థితిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు..

బుధవారం కలెక్టరేట్ మినీ కానారేన్స్ హాలులో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ గరవేతులు 38018 మందిని గుర్తించగా అందులో 3 నెలల లోపు ఉన్న గరవేతులకు 34198 మందిని మాత్రమే రిజిస్టర్ చేయడం పట్ల అసంత ృప్తి వ్యక్తం చేశారు. మహిళలు గరరే దాల్చిన 3 నెలల లోపే ఎందుకు చేయలేకపోతున్నారని డీఎంఎచ్వో ను ప్రశ్నించారు..తగినంత మంది ఆశా వర్కర్లు,ఏఎన్ఎం లు ఉన్నారు, గ్రామానికి కేవలం ఇద్దరూ లేదా ముగ్గురు గరవేతులు ఉంటారని వారిని కూడా రిజిస్టర్ చేయకపోతే ఎలా అని కలెక్టర్ అసంత ృప్తి వ్యక్తం చేశారు... ఆలస్యంగా నమోదు చేయడం వల్ల ఆరోగ్య పరిస్థితిలో ఇబ్బందులు ఉంటే గుర్తించే అవకాశం ఉండదన్నారు..మండల వారీగా సమావేశాలు నిర్వహించుకుని 3 నెలల లోపు నమోదు చేయని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ డీఎంఎచ్వో ను ఆదేశించారు.. ఎక్కడైతే తక్కువ శాతం నమోదు ఉందో సదరు మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించుకోవాలని కలెక్టర్ డిఎంహెచ్ఓ ను ఆదేశించారు.గరవేతుల ఆరోగ్య పరిస్థితిని క్రమం తప్పకుండా పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..

అభా ఐడిలు జెనరేషన్ కు సంబంధించి 68 శాతం మాత్రమే జెనరేట్ చేశారని, ఇంకా 7 వేల మందికి కార్డులు జనరేట్ చేయాల్సి ఉందని, కార్డుల జనరేషన్ వెంటనే పూర్తి చేసేలా చర్యలుతీసుకోవాలన్నారు. ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు డ్రైవ్ మోడ్ లో చేస్తే వెంటనే పూర్తి చేయవచ్చని కలెక్టర్ ఆదేశించారు.. ఈ అంశంపై పర్యవేక్షించాలని డీఎంఎచ్వో ను ఆదేశించారు.. టీనేజ్ ప్రెగ్నెన్సీలు ఎక్కువగా నమోదవుతున్నాయని, ఎందుకు జరుగుతున్నాయో కారణాలను విశ్లేషించాలని, ఇందుకోసం డివిజన్ స్థాయిలో ఆర్డీవో ఆధ్వర్యంలో ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిఎంహెచ్వోను ఆదేశించారు.. ఈ కమిటీ లో డిఐఒ, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, ఐసిడిఎస్, పోలీసు సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.. బాల్య వివాహాల వల్ల టీనేజ్ ప్రెగ్నెన్సీ లు వచ్చే అవకాశం ఉంటుందని, బాల్య వివాహాల నిరోధానికి పటిష'మైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ లకు సంబంధించి ఎక్కువ శాతం కరా?టక సరిహద్దు గ్రామాల్లోనే నమోదు అవుతున్నాయని, భార్య ఏ రాష్ట్రం నుండి, భర్త ఏ రాష్ట్రం నుండి, పెళ్లి ఎక్కడ జరిగింది, డేట్ ఆఫ్ బర్త్ తదితర వివరాలన్నింటిని సేకరించి నివేదిక తయారు చేయాలని కలెక్టర్ ఐసిడిఎస్, వైద్యాధికారులను ఆదేశించారు..నవజాత శిశువులను రిజిస్టర్ చేయడంలో ఆదోని డివిజన్లో హనుమాన్ నగర్ పీహెచ్సీలో 81 శాతం, పత్తికొండ డివిజన్లో పగిడ్రాయి పీహెచ్సీలో 77% మాత్రమే రిజిస్టర్ చేయడం ఏమిటని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు... వెంటనే మెడికల్ ఆఫీసర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నవజాత శిశువులను రిజిస్టర్ చేయడంలో పురోగతి సాధించాలన్నారు.. వచ్చే రెండు వారాల్లో పురోగతి చూపకపోతే తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కలెక్టర్ తెలిపారు.. 80 శాతం కంటే తక్కువ చేసిన పి హెచ్ సి ల మీద తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఓపి కౌంటర్ల వద్ద ఎక్కువమంది జనాభా ఉండకుండా వైద్య విభాగాల వారీగా టోకెన్ లను ఇచ్చే విధంగా కౌంటర్లను కలెక్టర్ జిజిహెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు..సమావేశంలో డిఎంహెచ్ఓ డా.శాంతికళ, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీక ృష? ప్రకాష్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రమణ్యం, అదనపు డిఎంహెచ్ఓ డా.భాస్కర్, డిసిహెచ్ఎస్ మాధవి, మలేరియా అధికారి నూకరాజు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చీడపీడ తెగుళ్ల నివారణ పై రైతులకు అవగాహన.
## నాగాటూరు కొణిదెల గ్రామాలలో
## పొలం పిలుస్తుంది కార్యక్రమం.



**నందికొట్కూరు జనవరి 22 పల్లె వెలుగు** మినుము పంటల్లో వైరస్ తేగులను కలగజేసే వైరస్ కలుపు మొక్కలు, తెగులు సోకిన మొక్కల నుండి తెల్ల దోమ ద్వారా మినుము పంటకు వ్యాప్తి చెందుతుందని, వైరస్ వలన కలుగుతుందని, ఆకులపై పసుపు ఆకుపచ్చ రంగులు మచ్చలు కనబడతాయని తద్వారా వంట దిగుబడిలో అధిక నష్టం కలగజేస్తుందని తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి షేక్ షా వలి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొణిదెల, నాగపూర్ గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి షేక్షావలి పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందరరేగా రైతులకు మినుము పంటలో వైరస్ తెగుళ్ల యాజమాన్యం, తెల్ల దోమ నివారణ, తామర పురుగులు నివారణ, పేను బంక తదితర తెగులు నివారణ పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్ మరియు జెడ్ బి ఎన్ ఎఫ్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.



# శ్రీశైలం లో బోరుబావులు ప్రారంభించిన శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి





**శ్రీశైలం. జనవరి 22 . పల్లె వెలుగు** శ్రీశైలం లో వివిధ ప్రదేశాలలో బోరువెలు ప్రారంభించిన శాసనసభ్యులు

భక్తుల సౌకర్యార్థమై దేవస్థానం పలుచోట్ల బోరా బావులను వేయించడం జరిగినది. హాటకేశ్వరం వద్ద రెండు బోరుబావులు, దేవస్థానం గో సంరక్షణశాల వద్ద ఒక బోరుబావి, రుద్రపార్కు వద్ద మరో బోరుబావి ఏర్పాటు చేయబడ్డాయి.భక్తులరద్దీ సమయాలలో ముఖ్యంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, ఉగాది మహొత్సవాలలో ఈ బోరుబావులు ఎంతగానో ఉపయోగపడుతాయి.గో సంరక్షణశాల వద్ద నెలకొల్పిన బోరుబావిని స్థానిక గౌరవ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముందుగా సంప్రదాయబద్ధంగా పూజాదికాలు నిర్వహించబడ్డాయి.దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు పి. మురళీబాలక ృష?, నీటిసరఫరా విభాగపు సహాయ ఇంజనీరు రాజేశ్వరరావు, నీటిసరఫరా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.





# శ్రీ రామలింగేశ్వర స్వామీ దేవాలయములో
## మార్మోగిన రామ స్మరణ



**చాగలమర్రి. జనవరి 22 . పల్లె వెలుగు** :చాగలమర్రి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామీ దేవస్థానంలో సమరసత సేవా ఫౌండేషన్ మహిళ సహా కన్వీనర్ ఎల్లంపల్లి లక్ష్మి దేవి ఆధ్వర్యములో మహిళతో శ్రీ రామ నామస్మరణ పదకొండు సార్లు జపించారు.లక్ష్మి దేవి మాట్లాడుతూ నేడు అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట జరిగి మొదటి సంవత్సరం కావస్తుంది కావున ప్రతి నోటా రామనామాలు జపించారు.ప్రతి రోజూ సాయంత్రం నిత్యపూజ కైపా మధుసూధన్ శర్మ ఆధ్వర్యములో మంత్ర పుష్పం పూజ కార్యక్రమము జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నాగభూషణం , శివ స్వాములు , మహిళలు , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.పూజ అనంతరం తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు.

# రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం

**పల్లె వెలుగు జనవరి 22** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందరరేగా బుధవారం డోన్ పట్టణ రైల్వే స్టేషన్ రోడ్డు నందు ఎంవీఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సాయి శ్రీ జూనియర్ కాలేజి, ప్రభుత్వ బాలికల పాఠశాల పిల్లలు, ఉపాద్యాయులు కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డోన్ సబ్ కోర్టు జడ్జి తంగమణి పాల్గొన్నారు. ఈ సందరరేగా సబ్ కోర్ట్ జడ్జి తంగమణి జెండా ఊపి ప్రారంభించి, ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన చేశారు. ఈ కార్రృమంలో డోన్ పట్టణ ఎస్సైలు శరత్ కుమార్ రెడ్డి, నరేంద్ర కుమార్, సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ హైకోర్టుకు
## ఇద్దరు కొత్త జడ్జిల నియామకం

ఏపీ హైకోర్టుకు కొత్తగా ఇద్దరు అడిషనల్ జడ్జిలను నియమించారు. ఏపీ హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా అవధానం హరిహరనాథ శర్మ, డాక్టర్ యడవల్లి లక్ష్మణరావులను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు ఇచ్చారు. ఈ




మేరకు కేంద్ర లా అండ్ జస్టిస్ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది.

అవధానం హరిహరనాథ శర్మ, యడవల్లి లక్ష్మణరావు ఏపీ హైకోర్టు అడిషనల్ జడ్జిలుగా రెండేళ్ల పాటు కొనసాగుతారు. వీరిద్దరినీ అదనపు జడ్జిలుగా నియమించాలన్న ప్రతిపాదనకు జనవరి 11న జరిగిన సమావేశంలో సుప్రీంకోర్టు కొలీజయం ఆమోదం తెలిపింది.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి





**-భక్తులకు చిన్న ఇబ్బందులు కూడ కలుగకూడదు**

**- జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

శ్రీశైలం. జనవరి 22 . పల్లె వెలుగు ):మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి చిన్న ఇబ్బందులు కూడ తలెత్తకుండా శ్రీస్వామి అమ్మవార్లను సంతృప్తికరంగా దర్శించుకునేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం దేవస్థాన అన్న ప్రసాద వితరణ భవన ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ రూంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల నిర్వహణపై జిల్లాధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పి యుగంధర్ బాబు, శ్రీశైలం సబ్ డిఎఫ్ఓ మహమ్మద్ అన్వర్ ఆలీ, సబ్‌కలెక్టర్ సాదిక్ త్రివినాద్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఫిబ్రవరి 19 నుండి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో దేవస్థానం సిబ్బంది, పోలీస్, జిల్లా అధికారులు సమన్వయముతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసేందుకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని సూచించారు. శాఖల వారిగా సమీక్షిస్తూ, అవసరమైన ప్రతిపాదనలను సమర్పిస్తే దేవస్థానం కార్యనిర్వహణాధికారిని సమన్వయం చేసి సంబంధిత ఏర్పాట్లపై చర్యలు తీసుకుంటామన్నారు. భక్తులకు చేసే ఏర్పాట్లపై 200 శాతం పకడ్బంది ప్రణాళికలు రూపొందిస్తే 100 శాతం అమలులోకి వస్తాయన్నారు. ప్రధానంగా పారిశుద్ధ్యం, త్రాగునీరు, టాయిలెట్స్, పార్కింగ్, రవాణా, భక్తులకు శీఘ్రదర్శనం తదితర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా వెంటనే స్పందించి ఏర్పాట్లలో నిమగ్నం కావాలన్నారు. లక్షల మంది పాదయాత్ర భక్తులు వచ్చే మార్గాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని మెడికల్ అధికారులను ఆదేశించారు. భీముని కొలను, కైలాసద్వారం ప్రాంతాల్లో ప్రమాదానికి గురైన బాధితులకు స్ట్రేచ్చర్లు, అంబులెన్సులను కూడా అందుబాటులో ఉంచాలని కలెక్టర్ డిఎంఅండ్ హెచ్‌ఓను ఆదేశించారు. క్యూలైన్లలో స్వామిఅమ్మవార్ల దర్శనార్థమై వేచివుండే భక్తులు ఇబ్బందులు పడకుండా త్రాగునీరు, పాలు, అల్పాహారం అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారిని సూచించారు. తెలంగాణా, కరా?టక, ఇతర రాష్ట్రాల నుంచి దాదాపు 800 బస్సులు వచ్చే అవకాశం వుందని ట్రాఫిక్ అంతరాయం లేకుండా పటిష్ట ప్రణాళికలతో పార్కింగ్ చేసుకుని తిరిగి వెళ్ళేందుకు సూచిక బోర్డులతో పాటు తగు సూచనలను జారీ చేయాలన్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా సమాచారం నిమిత్తం హెల్ప్ డెస్క్, కంట్రోల్ రూమును ఏర్పాటు చేసి తగు సమాచారాన్ని భక్తులకు తెలపాలన్నారు. శ్రీశైలక్షేత్ర పరిధిలో శానిటేషన్ సిబ్బందితో ఎక్కడ చెత్తా చెదారం, మురికికాల్వలు శు భ్రం తదితర పారిశుద్ధ్య పనులను 24 గంటల పాటు మూడు షిఫ్టులలో పనిచేసేలా చర్యలు తీసుకుకోవాలని డీపిఓ ను ఆదేశించారు. అటవీశాఖ పరిధిలో ఉన్న చెక్‌పోస్టులలో ఫిబ్రవరి 19 నుండి మార్చి 1వ తేదీ వరకు ఎలాంటి రుసుం తీసుకోకుండా వాహనాలను అనుమతించాలని ఫారెస్ట్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని ప్రాంతాలలో దోమల నియంత్రణకు ఫాగింగ్ మిషన్లు వినియోగించాలని మలేరియా అధికారులను సూచించారు. హెూటళ్ళలో విక్రయించే తినుబండరాలను శ్యాంపిల్స్ ను సేకరించి తనిఖీ చేయడంతో పాటు ధరల సూచికల బోర్డులను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై, లీగల్ మెట్రాలజి అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరాకు అమలు చేయడంతో పాటు అవసరమైన జనరేటర్లను సమకూర్చాలని ఏపీఎస్‌పి డీసీఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయముతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. గతంలో జరిగిన చిన్న చిన్న లోటుపాట్లు వుంటే సరిచేసుకోవాలని సూచించారు. ఫారెస్ట్, పోలీసు అధికారులు సహకరించి సాక్షి గణపతి సమీపంలో ట్రాఫిక్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బ్రహ్మోత్సవాలలో అన్ని శాఖలు బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని అధికారులను సూచించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు శ్రీశైలంలో భక్తులకు చేస్తున్న ఏర్పాట్లపై పిపిటి ద్వారా వివరించారు. అడిషనల్ ఎస్పి యుగంధర్ బాబు మాట్లాడుతూ క్యూ లైన్లలో భక్తులు ఇబ్బంది పడకుండా తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. దాదాపు 3 వేల పోలీసు సిబ్బందితో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.

## రీసర్వేతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం... తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్



జూపాడు బంగ్లా జనవరి 22 పల్లె వెలుగు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రీసెర్వేతో గ్రామాలలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ అన్నారు. మండలంలోని 80 బన్నూరు గ్రామంలో బుధవారం రీ సర్వేను ఆయన ప్రారంభించారు. ఈ సందరరేగా తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ 80 బన్నూరు గ్రామ రెవెన్యూ 47 72. 05 ఎకరాలు ఉందని ఈ భూములను రీ సర్వే చేస్తామని తెలిపారు. ప్రతి రైతు తమ భూముల వద్ద ఉండి సర్వే చేయించుకోవాలన్నారు . గతంలో గొలుసుతో సర్వే చేశారని దీంతో కొలతలు అటు ఇటుగా ఉండేవని ఇప్పుడు సాంకేతికతతో చేపట్టే సర్వేలో ఏమాత్రం తేడా ఉండదు అన్నారు. ప్రతిరోజు 20 ఎకరాల మేర సర్వే చేయిస్తామన్నారు. రైతులకు నోటీసు ద్వారా ఫోన్ కాల్ ద్వారా వాట్సాప్ మెసేజ్ ద్వారా ముందస్తు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు .పూర్వపు రికార్డుల్లో ఎంత భూమి ఉందో అంత మేరా సరిగ్గా అందిస్తామన్నారు. ఇందుకోసం ప్రతి రీ సర్వేర్ లో ఇద్దరు సర్వేలు సిబ్బంది స్థానిక సర్వే డిటి ఆర్ ఐ వీఆర్వోలు ఉంటారని తెలిపారు. ఈ రీ సర్వేలో రెండు టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 80 బన్నూరు రెవిన్యూలో సర్వేను ఎలా చేయాలి కొలతలు వాటి వివరాలు ఒంటి విషయాలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వేలో డిప్యూటీ తాసిల్దార్ జి. నాగన్న (ఆర్ఎస్) సర్వేయర్ డి అతీఫ్ ,వీఆర్వో అల్లావుద్దీన్, గ్రామ రెవెన్యూ అధికారి సుధాకర్, సామన్న, గ్రామ సర్వేలు, గ్రామ రెవెన్యూ సహాయకులు రమణ, శిలార్, పాల్గొన్నారు.



# శ్రీశైలం లో లోక కల్యాణం కోసం సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



శ్రీశైలం. జనవరి 22 . పల్లె వెలుగు శ్రీశైలం లో శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం లోక కల్యాణం కోసం దేవస్థానం బుధవారం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. ప్రతి బుధవారం, సంకటహర చవితిరోజులు మరియు పౌర?మిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామ ృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.

వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా



కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## శ్రీశైలం లో లోకకల్యాణం కోసం వీరభద్రస్వామికి విశేష పూజలు



శ్రీశైలం. జనవరి 22 . పల్లె వెలుగు :శ్రీశైలం లో ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు లోకకల్యాణం కోసం దేవస్థానం బుధవారం సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దురిక్షేనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివ ృద్ధి జరుగుతుంది. ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. వీరభద్రస్వామికి పంచామ ృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

## కోడి పందెం ఆడుతున్న 11 మంది పై కేసు నమోదు ఎస్ఐ

**నగదు, 10 మోటార్ సైకిల్లు 2 కోళ్ళు స్వాధీనం**

రుద్రవరం ప్రతినిధి జనవరి 22 పల్లె వెలుగు రుద్రవరం మండలం, హరినగరం పొలిమేర లో బుధవారం నాడు కోడి పందెం ఆడుతున్న రుద్రవరం, గోవిందపల్లె, ఆళ్ళగడ్డ, బచేపల్లి, రామచంద్ర పురం, మద్దపల్లె గ్రామాలకు చెందిన 11 మందిని అదుపులోకి తీసుకుని వారి నుండి 43400/- నగదు, 10 మోటార్ సైకిళ్ళు ను మరియు రెండు కోళ్ళను స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు.



## అహెూబిలంలో స్వాతి వేడుకలు... సుదర్శన హెూమం



ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 22 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహెూబిలంలో బుధవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం పర్వదినం సందరరేగా వేద పండితులు విశేష పూజలు నిర్వహించారు. శ్రీ ప్రహ్లాద వరద స్వామి వారి మూలవిరాట్ కు అభిషేకము, శ్రీ అమ ృతవల్లి అమ్మవారి ఉత్సవమూర్తులకు విశేష పుష్పాలంకరణ చేసి సుదర్శన హెూమం, పూరా?హుతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఆంధ్ర ప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ కాలమాన పట్టిక విడుదల చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్




**నంద్యాల ప్రతినిధి. జనవరి 22 . పల్లె వెలుగు**):నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఆంధ్ర ప్రదేశ్ ఉర్దూ టిచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జీ. నూర్ మోహిద్దీన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ కాలమాన పట్టిక ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాటలాడుతు ఉర్దూ లోకం లో మన పూర్వీకుల ను ప్రస్తుత సమాజానికి పరిచయం చేయడానికి అసోసియేషన్ నాయకుల చిత్రపటాలకు బదులు అంతర్జాతీయ కవి, "సారె జహన్ సె అఛా హిందుస్తాన్ హమారర" గీత రచయిత అల్లామ ఇక్బాల్ ఫోటో ను తమ అసోసియేషన్ కాలమాన పట్టిక లో ప్రచురించి, జిల్లా లోని ప్రతి ఉర్దూ పాఠశాల కు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు..

ఉర్దూ భాష అభివృద్ధి కి, ఉర్దూ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అసోసియేషన్ నాయకులు చేస్తున్న కృషి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఉర్దూ రేంజ్, ఇమాముల సంఘం జిల్లా అధ్యక్షులు హాఫీజ్ ఆంజద్ బాష సిద్దికి అసోసియేషన్ రాష్ట్ర జిల్లా నాయకులు, సి. ఫజ్లూర్ రహమాన్, అంజద్ షరీఫ్, ఎండి. ఇబ్రహీం, షమీమ్ భాను, హిల్డా, జమాల్ బాష, పాల్గొన్నారు.

## మాజీ ఆర్మీ హవాల్దార్ దౌలత్ ఖాన్ మృతి చాలా బాధాకరం మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్




**నంద్యాల ప్రతినిధి. జనవరి 22 . పల్లె వెలుగు** నంద్యాల పట్టణంలోని స్థానిక 6 వార్డు నందు నివాసం ఉంటున్న మాజీ సైనికులు దౌలత్ ఖాన్ మృతి చాలా బాధాకరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఈ సందరరేగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం రాజ్ టాకీస్ నందు మాజీ సైనికుల సంక్షేమ సంఘం నాయకులు మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యను వివరించడం జరిగింది సమస్యను విన్న మంత్రివర్యులు ఫరూక్ వెంటనే స్పందిస్తూ చనిపోయిన మాజీ సైనికుడు దౌలత్ ఖాన్ కూతురికి మున్సిపాలిటీలో ఏదో ఒక జాబ్ ఇప్పిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది.

## డిజిటల్ అరెస్ట్ పేరుతో దోచుకుంటున్న దోపిడీ ముఠా సభ్యుడు అరెస్టు

### 24.5 లక్షల నగదు రెండు సెల్ ఫోన్లు రెండు లాప్టాప్స్ ఒక కారు 16 గ్రాముల బంగారు స్వాధీనం



**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 22 . పల్లె వెలుగు**

డిజిటల్ అరెస్ట్ పేరుతో దోచుకుంటున్న దోపిడి ముఠా సభ్యుడు అరెస్ట్. 24.5 లక్షల నగదు 2సెల్ ఫోన్లు, 2 లాప్టాప్స్ ,1కారు,16 గ్రాముల బంగారం స్వాధీనం. మనీలాండరింగ్ నగదు లావా దేవి జరిగిందంటూ వాట్సప్ కాల్. మీ దగ్గర ఉన్న నగదు బదిలీ చేయాలి మనీలాండరింగ్ నగదు కాకపోతే మీ అకౌంట్ కి రిలీజ్ చేస్తాం.నగదు పంపకపోతే అరెస్టు చేస్తామంటూ బెదిరింపులు. చేసినట్లు తిరుపతి ఎస్పీ మణికంఠ చందోలు తెలిపారు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఢిల్లీకి చెందిన సిబిఐ అధికారి అంటూ తిరుపతికి చెందిన ఓ మహిళను బురిడీ కొట్టించి 2.5 కోట్ల నగదు చోరీ.

మహిళ కాల్ చేసిన కాజేసిన వారు స్పందించక పోవడంతో తిరుపతి వెస్ట్ పోలీసులను సంప్రదించారు కేసు నమోదు చేసిన వెస్ట్ పోలీసులు నిందితుడి అకౌంట్లో ఉన్న 26 లక్షల నగదు ఫ్లీజ్. ప్రత్యేక బృందాల తో విచారణ చేసి రాజమండ్రి కి చెందిన అరుణ్ కుమార్ ను అరెస్టు చేయడం జరిగిందన్నారు నగదు లావాదేవీలు జరిపిన మరి కొన్ని అకౌంట్లనుండి నగదును రికవరీ చేయవలసి ఉందని తెలిపారు కేసులో ప్రతిభ ఘనపరిచిన వెస్ట్ సిఐ మురళీమోహన్, సైబర్ క్రైమ్ సీఐ వినోద్ కుమార్ ,సీసీఎస్ సీఐ ప్రకాష్ కుమార్ ,లను ఎస్పైలను అభినందిస్తున్నాం.

వీడియో కాల్స్, మెసేజ్ ల ద్వారా దర్యాప్తు సంస్థలు అరెస్టు చేయవు. ఓటీపీలు బ్యాంకు వివరాలు తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని వ్యక్తిగత వివరాలను కూడా ఎవరితోనూ పంచుకోవద్దంటూ ప్రజలకు హితవు తెలిపిన ఇన్చార్జి ఎస్పీ మణికంఠ చందోలు

సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930.

112, గాని తిరుపతి పోలీస్ వాట్సప్ నెంబర్ 80 99 999977 అత్యవసర సమయాల్లో ఈ నంబర్లను వినియోగించుకోవాలని ఎస్పీ మణికంఠ చందోలు తెలిపారు

## మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని కలిసిన ఆర్డిఓ చల్లా విశ్వనాథ్,సీఐ కంబగిరి రాముడు



**నంద్యాల ప్రతినిధి. జనవరి 22 .పల్లె వెలుగు** :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల ఆర్డిఓ చల్లా విశ్వనాథ్ నంద్యాల ఎమ్మార్వో పత్తి శ్రీనివాసులు మరియు నంద్యాల 3 టౌన్ సీఐ కంబగిరి రాముడు అనంతరం పలు అభివృద్ధి పనుల మరియు శాంతిభద్రతల గురించి గురించి చర్చించడం జరిగింది.

# ఆరోగ్యం, విద్య, ఆవిష్కరణలకే మా ప్రాధాన్యత

### బిల్‌గేట్స్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

**దావోస్, చీఫ్ బ్యూరో జనవరి 22 :పల్లె వెలుగు**

ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు, బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బిల్ గేట్స్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు మూడోరోజు బిల్ గేట్స్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి పలు అంశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్, డయాగ్నోస్టిక్స్ ప్రారంభించాలని ఈ కేంద్రం ప్రజలకు అధునాతన ఆరోగ్య సదుపాయాలు అందిస్తుందని చెప్పారు.

**ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు సలహా కోరిన సీఎం :**

ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయనున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్శిటీ కోసం బిల్ గేట్స్‌ను సలహాదారుల మండలిలో భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ విజయవంతంగా అమలు చేస్తున్న హెల్త్ డ్యాష్‌బోర్డ్‌లు, సామాజిక కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా నిర్వహించాలని చంద్రబాబు సూచించారు. అంతర్జాతీయ ఆవిష్కరణలను స్థానికంగా వినియోగించుకునేలా సాయం అందించాలని కోరారు. బిల్ గేట్స్ ఫౌండేషన్‌కు దక్షిణాది రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్‌ను ముఖద్వారంగా చేసుకునేలా సహకరిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

**బీఎంజీఎఫ్ భాగస్వామ్యానికి ఎదురుచూస్తున్నా :** చాలా రోజుల తర్వాత బిల్ గేట్స్‌ను కలుసుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఈ సందరరేగా ముఖ్యమంత్రి అన్నారు. సాంకేతికతను వినియోగించుకోవడంలోనూ, ఆవిష్కరణలపై దృష్టిపెట్టడంలో గేట్స్ అందరికీ స్ఫూర్తిగా నిలిచారని చెప్పారు. ఆరోగ్యం, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇన్నోవేషన్‌పై పరస్పరం సహకరించుకోవడానికి గల అవకాశాలను ఇరువురం చర్చించినట్టు ముఖ్యమంత్రి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పురోగతిలో బీఎంజీఎఫ్ భాగస్వామి కావాలని... ఇందుకోసం ఎదురుచూస్తున్నట్టు తెలిపారు.

**హిందుస్థాన్ యూనిలీవర్‌కు ఆహ్వానం :**

ప్రపంచవ్యాప్యంగా వినియోగ వస్తువులు విక్రయించే యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ఫుడ్, హోమ్ కేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సంబంధిత ఉత్పత్తులకు పేరున్న సంస్థ యూనిలీవర్. భారత్‌లో హిందుస్థాన్ యూనిలీవర్ పేరుతో విక్రయాలు జరుపుతోంది. భారత్‌లో డిమాండ్‌కు అనుగుణంగా మరింతగా విస్తరించాలని చూస్తోంది. ఇందులో భాగంగా ఏపీలో రూ. 330 కోట్లతో పామాయిల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలని భావిస్తోంది. అలాగే బ్యూటీ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు విశాఖపట్నం అనుకూలంగా వుంటుందని విల్లెం




ఉజ్జెన్‌కు ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో పెద్దఎత్తున వచ్చే వ్యవసాయ దిగుబడులను హిందుస్థాన్ యూనిలీవర్ వినయోగించుకోవచ్చని... ఫుడ్ ప్రాసెసింగ్, బ్యూటీ, హోమ్ కేర్ ఉత్పత్తుల తయారీకి రాష్ట్రం అనుకూలంగా ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు.

**సెన్మట్ సీఈవోతో భేటీ :** వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ మెటీరియల్స్ (సెన్మట్) హెడ్ రాబర్టో బోకాను సమావేశమైన ముఖ్యమంత్రి.. గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్, సోలార్ మాన్యుఫాక్చరింగ్ వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ కంపెనీల పెట్టుబడులు తరలివచ్చేలా సెన్మట్ సహకారం అందించాలని కోరారు. క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్ – స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు డబ్ల్యూఈఎఫ్ మద్దతివ్వాలని అభ్యర్థించారు.

## ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల ప్రతినిధి. జనవరి 22 . .పల్లె వెలుగు** నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక అయిన "ప్రజా దర్బార్ "లో రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. పలు రకాల సమస్యలతో వచ్చిన వారి నుండి అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.



## లక్షల రూపాయలు వసూలు చేసిన నకిలీ జడ్జి అరెస్ట్

**ఏలూరు చీఫ్ బ్యూరో జనవరి 22 పల్లె వెలుగు** ఉద్యోగాలు ఇప్పిస్తామని యువత వద్ద లక్షల రూపాయలు వసూలు చేసిన నకిలీ జడ్జి అరెస్ట్.

ముద్దాయి తెలంగాణ రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ గ్రామానికి చెందిన సామంతుల నరేందర్ గా గుర్తింపు. ఏలూరు నగరంలోని కొత్తపేటకు చెందిన నామాల నిర్మల అలియాస్ సామంతుల నిర్మలను మ్యాట్రిమోనీ ద్వారా పరిచయం చేసుకొని వివాహం చేసుకుని

వివాహ సమయంలో 25 లక్షలు కట్నంగా తీసుకున్న నరేందర్ మరొక 50 లక్షలు డిమాండ్ చేయడంతో ఏలూరులోని మహిళా పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించిన నిర్మల.

దీంతో కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ కాంతిప్రియ దర్యాప్తు చేపట్టడంతో నకిలీ జడ్జి అవతారంలో ఎందర్నో మోసగించినట్లు విషయం వెలుగు చూసిన వైనం. నిందితుడి పై ఇప్పటికే ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో పలు కేసులు నమోదయి ఉన్నట్లు గుర్తింపు.

ముద్దాయి నరేందర్ గతంలోనే అనేక మోసాలకు పాల్పడి ఎంతమంది యువతీ యువకుల జీవితాలతో ఆటలాడుకున్నట్లు గుర్తించడంతో ఎస్సై కాంతిప్రియ ఆధ్వర్యంలో బుధవారం ఏలూరు రైల్వే స్టేషన్ లో నిందితుడు నరేందర్ ని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసిన వైనం. ఏలూరులోని డిఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డిఎస్పీ శ్రావణ్ కుమార్.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com